నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 08, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు







# ఆరోగ్య తెలంగాణే కేసీఆర్ ఆకాంక్ష




## కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన మంత్రి

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీ ష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాచారం గ్రామంలో 2లో...



**ప్రభాతవార్త - సూర్యాపేట :** పెద్దగట్టు జాతరలో భాగంగా మంగళవారం మూడవ రోజు చంద్రపట్నం కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లింగమంతుల స్వామి మాణిక్యమ్మల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించగా భక్తులు కన్నులవిందుగా తిలకించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఉదయం నుండే భక్తులు పెద్దఎత్తున కళ్యాణాన్ని తిలకించేందుకు ఆలయానికి తరలివచ్చారు. ఈ జాతరలో ప్రధాన ఘట్టం కళ్యాణంతో పూర్తి అయినట్లే.

## కన్నుల విందుగా..

# కల్యాణం

పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు

దేవరపెట్టెను దర్శించుకున్న ప్రజలు

కళ్యాణం అనంతరం భక్తుల దర్శనార్థం దేవరపెట్టెను లింగమంతుల స్వామి, చౌడమ్మ తల్లి ఆలయాల మధ్య ఉంచారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దేవరపెట్టెను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు బారులు తీరి తమ భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు. సాంప్రదాయ నృత్యాలు, బేరీల చప్పుళ్లు, విన్యాసాలతో గట్టు ప్రాంగణమంతా ఓ లింగా నామస్మరణతో మారు మోగింది. సంప్రదాయ బద్దంగా చంద్రపట్నం కార్యక్రమాన్ని పూజారులుగా వ్యవహరించిన బైకాన్లు పసుపు, కుంకుమ, తెల్లపిండిలను అద్ది 16 గదుల చంద్రపట్నం పరిచారు. మేళతాళాలు, వాయిద్యాల నడుమ చంద్రపట్నం మీదకు దేవరపెట్టెను తెచ్చి నాలుగు వైపులా ముంత 2 లో..







# తల్లిదండ్రులను కోల్పోయిన ఆడ బిడ్డల పూర్తి బాధ్యత నాదే

## కలెక్టర్ పమేలా సత్పతి

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన నిరుపేద ఆడ బిడ్డల పూర్తి బాధ్యత తేన దేనని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన తేజ, క్రిష్ణవేణిలు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పమేలా సత్పతిని కలిశారు. వారి యోగ క్షేమాలను తెలుసుకున్న కలెక్టర్ ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో డిఎంహెచ్ఓ కార్యాలయంలో వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. పెద్ద అమ్మాయి తేజకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ పద్దతిలో ఉద్యోగం ఇప్పిస్తానని, చిన్న అమ్మాయి క్రిష్ణవేణిని చౌటుప్పల్‌లోని కస్తూరిబా పాఠశాలలో చదివిస్తామని, నెలకు రూ.2 వేల ఉపకార వేతనాలను

## రోడ్డు ప్రమాదంలో..

# ముగ్గురు మృతి

తిరుమలగిరి మున్సిపాల్టీకి చెందిన ఇద్దరు

శాలిగౌరారం మండలం బైరవుని బండ గ్రామానికి చెందిన మరొకరు మృతి



కారు ఢీ కొని మృతి చెందిన శేఖర్, మున్నా



దండు నరేందర్ రెడ్డి



శేఖర్

తిరుమలగిరి/నార్కట్‌పల్లి

తిరుమలగిరి మున్సిపాల్టీకి చెందిన వాతం శేఖర్, డిసిఎం డ్రైవర్ ఎం.డి.మున్నా ఇరువురు హైద్రాబాద్‌కు వెళుతుండగా జనగాం జిల్లా వనపర్తి వద్ద డిసిఎం చెడిపోవడంతో అటు నుంచి వస్తున్నకారు అతివేగంగా వచ్చి ఢీ కొట్టడం తో శేఖర్, మున్నా అక్కడికక్కడే మృతి చెందారు. వాతం శేఖర్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. అతను పాత ఇనుప సామాను అమ్ముకొని జీవనం సాగించేవాడు. అతడి అకాల మరణంతో పిల్లలు అనాథలుగా మారా రని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. వారి 2లో...




2లో...

# ప్రజలకు అందుబాటులో ఉంటా

## -క్రైమ్ రేటు తగ్గించేందుకు చర్యలు

## : జిల్లా ఎస్‌పి అపూర్వరావు

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో సిబ్బంది మంచిగా ప్రవర్తించాలని, వారి సమస్యలను విని పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి అపూర్వరావు అన్నారు. మంగళవారం సాయంత్రం మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు



# బుద్ధవనంను సందర్శించిన కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు బృందం

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంను మంగళవారం నాడు కృష్ణానది యాజమాన్య బోర్డు సభ్యులు సందర్శించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు సందర్శనలో భాగంగా మంగళవారం నాడు కృష్ణానది యాజమాన్య బోర్డు సభ్యులు సాగర్‌కి చేరుకున్నారు. బుధవారం నాడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని ప్రధాన డ్యాం, కాలువలు, ఎస్‌ఎల్బీసీలను 2లో...

# కన్నులవిందుగా లింగమంతుల స్వామి కళ్యాణం

**(మొదటి పేజీ తరువాయి..)**

ముందుగా బైకాన్లతో చంద్రపట్నం వేయించి వాయిద్యాలు వాయిస్తూ కథాగానం చేస్తూ చంద్రపట్నం వేసే ప్రాంతాన్ని శుభ్రపరిచారు. అనంతరం దీర్ఘచతురస్రాకారంలో చందనం చల్లారు. యాదవుల ఆచారం ప్రకారం లింగమంతుల స్వామి, మాణిక్యమ్మల చరిత్రను తెలిపే పాటలను పాడారు. కళ్యాణం ముగియగానే డప్పు చప్పుళ్లు, నృత్యాలతో ఊరేగింపుగా చేశారు. కథ చెప్పినంత సేపు భక్తులు ఎంతో శ్రద్ధతో విని తమ ఆధ్యాత్మికతను చాటుకున్నారు. జానపథ కళాకారుల ప్రదర్శన ఆకట్టుకుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకున్నారు. కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఎప ్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ కార్యక్రమ విజయవంతానికి కృషి చేశారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి కళ్యాణోత్స వంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. నీటి వసతి, పారిశుద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జాతర విధులు నిర్వహిస్తున్న అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి పలు ప్రాంతాలను పరిశీలించి అధికారులకు సూచనలిచ్చారు. ప్రభుత్వం అన్ని జాతరలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. నిధులు కూడా మంజూరు చేస్తూ జాతరల విజయవంతానికి సహకరిస్తుందన్నారు. పోలీస్ కంట్రోల్ రూమ్ సీసీ కెమెరాల పుటేజిని పరిశీలించి నిరంతరం నిఘా ఉండాలని ఆదేశించారు. గుట్టపై క్షౌరశాలలను పెంచనున్నట్లు మంత్రి తెలిపారు. భక్తులకు సరైన వైద్య సౌకర్యం అందుబాటులో ఉంచాలన్నారు. చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. జాతరకు వచ్చిన పిల్లలు, వృద్దులు తప్పిపోతే వెంటనే గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించాలన్నారు. వ్యర్థపదార్థాలను ఎప ్పటికప్పుడు తొలగించే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మ ంత్రి ఆలయానికి రాగానే అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేపట్టారు. నాలుగవ రోజైన బుధవారం నెలవారం కార్యక్రమాలను నిర్వహించేందుకు అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు చర్యలు తీసుకుంటున్నారు. భక్తుల తాకిడి కొనసాగుతూనే ఉంది. ఆసియాలో రెండవ అతి పెద్ద జాతర కావడంతో నిత్యం భక్తులు వచ్చి లింగమంతుల స్వామిని దర్శించుకుంటున్నారు. ట్రాఫిక్ పెరగడంతో రాకపోకలకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు.

# రోడ్డు ప్రమాదంలో

**(మొదటి పేజీ తరువాయి..)**

కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరారు.

నార్కట్‌పల్లి : రోడ్డుపై నిర్లక్ష్యంగా ట్రాక్టర్ ఉంచడం వల్ల సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మంగళవారం మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శాలిగౌరారం మండలం భైరవుని బండ గ్రామానికి చెందిన దండు నరేందర్ రెడ్డి (42) వృత్తి పరంగా డిసిఎం డ్రైవర్‌గా తన జీవనోపాధి కొనసాగిస్తున్నాడు.కాగా ఆదివారం డిసిఎంలో సిమెంట్ దిమ్మెలను చిట్యాలలో లోడ్ చేసుకుని నల్గొండకు వెళుతుండగా మార్గమధ్యలో నార్కట్‌పల్లి అద్దంకి రహదారిపై ఎటువంటి సిగ్నల్ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ఆపిన ట్రాక్టర్ ట్రాలీ వలన ప్రమాదవశాత్తు డిసిఎం ట్రాక్టర్ ట్రాలీని ఢీకొని డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయి తీవ్ర గాయాలపాలయ్యారు.మెరుగైన వైద్య సేవల నిమిత్తం ఎల్‌బినగర్ కామినేని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ నరేందర్ రెడ్డి మంగళవరాం ఉదయం మృతి చెందాడు.కాగా తన భర్త మృతికి కారణమయిన ట్రాక్టర్ ట్రాలీ యజమానిపై చర్యలు తీసుకోవాలని మృతుని భార్య దండ శైలజ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

# ప్రజా సమస్యలపై వార్డుల వారిగా సమగ్ర సర్వే చేయండి

**-రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు**




భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భద్రాచలం పట్టణ కార్యవర్గ సమావేశం లంకపల్లి విశ్వనాధ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడు తూ.. భద్రాచలం పట్టణంలో ప్రజల సమస్యలపై స్థానిక సమస్యలపై వార్డుల వారీగా సమగ్ర సర్వే చేసి సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్మించాలని ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ల్లో భద్రాచలం పట్టణానికి మరొకసారి అన్యాయం జరిగిందని, గతంలో ముఖ్యమంత్రి ప్రకటించిన 100 కోట్లు, వరదల కారణంగా ప్రకటించిన 1000 కోట్ల మీద స్పష్టత లేదని అన్నారు. భద్రాచలం పట్టణాన్ని మూడు ముక్కలు చేసే జీవో నెంబర్ 45 ఈ బడ్జెట్ సమావేశాంలో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని 39 బూతులలో బూత్ కమిటీల ద్వారా పార్టీని ప్రతిష్టపరిచేందుకు నేటి నుండి బూత్ బూత్‌కు సిపిఐ నినాదంతో కార్యకర్తలు ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్, సిపిఐ నాయకులు బల్ల సాయికుమార్, మారెడ్డి శివాజీ, దారపునేని రమేష్, బత్తుల నరసిం హులు, మువ్వా రామలక్ష్మి, హిమాం కాసిం, ఎస్‌విఎస్ నాయుడు, పడిసిరి శ్రీనివాసరావు, విద్యార్థి యువజన సమాఖ్య నాయకులు వంకపాటి తురుపతిరావు, మారెడ్డి గణేష్, డానియల్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో వైద్యశాఖ సూపరింటెండెంట్‌కు వినతి



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలంలోని విద్యావ్యవస్థకి సంబంధించిన పలు హాస్టల్ సముదాయాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్జీ, కస్తూర్బా, గురుకుల పాఠశాల హాస్టల్లో విద్యానభ్యసిస్తున్న పలువురు విద్యార్థులు ఈ మధ్యకాలంలో విషపూరితమైన జ్వరాలు, జలుబు, దగ్గు లాంటి వ్యాధుల బారిన పడిన నేపథ్యంతో విద్యార్థుల ఆరోగ్యసంరక్షణా దృష్ట్యా తక్షణమే మండల వైద్యా సంబంధిత అధికారుల సర్యవేక్షణలో హాస్టల్స్, పాఠశాలలో తక్షణమే మెడికల్ క్యాంప్స్ నిర్వహించి విద్యార్థుల ఆరోగ్య స్థితి గతులపై నిత్యం పర్యవేక్షించాలని ఈ సందర్భంగా వైద్యశాఖ సూపరింటెండెంట్‌ని యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి వినతిపత్రం అందించి కోరారు. అదేవిధంగా హాస్టల్స్, పాఠశాలలో సానిటైజేషన్ తదితర పరిశుభ్రత విషయాలలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థుల సంరక్షణకై మరింత చొరవతీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నిమ్మల హరీష్‌యాదవ్, యువజన కాంగ్రెస్ శ్రేణులు, నవీన్, కిట్టు, కళ్యాణ్, సతీష్, సాయిరెడ్డి, పార్టీ సోషల్ మీడిమా సభ్యులు పాల్గొన్నారు.



# ఆరోగ్య తెలంగాణే కేసీఆర్ ఆకాంక్ష

**(మొదటి పేజీ తరువాయి..)**

కంటి వెలుగు శిబిరాన్ని మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణే ముఖ్యమంత్రి ఆకాంక్ష అని, కంటి చూపు ఉంటేనే మన జీవితం ముందుకెల్తుందని, అందత్వంలేని తెలంగాణ కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క వ్యక్తి కంటి సమస్యతో బాదపడుకూడదని కంటి వెలుగు పథకానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. కంటి వెలుగు ఒక మంచి ప్రజాప్రయోజిత కార్యక్రమని ప్రజలు మరింతగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొలక సైదమ్మ, బొబ్బయ్య, ఎంపీపీ నెమ్మాది బిక్షం, ఎంపీటీసీ నాగునాయక్, సర్పంచ్ చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మామిడి అంజయ్య, ముదిరెడ్డి రంగారెడ్డి, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, డాక్టర్లు స్రవంతి, స్వాతి, సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, ఏఎన్‌ఎంలు దుర్గాభవాని, వీరమ్మ, ఆశాలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన ఆడ బిడ్డల పూర్తి బాధ్యత నాదే

**(మొదటి పేజీ తరువాయి..)**

సైతం అందజేస్తామన్నారు. ఏ సమయంలో నూఐనా తన వద్దకు రావచ్చని వారికి కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చైల్డ్ వెల్ఫేర్ అధికారులు అనాధ యువతులకు నిత్యవసర సరుకులను అందజేయడంతో పాటు చిన్న అమ్మాయికి స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ వినోద్, సర్పంచు కట్టెల భిక్షపతి తదితరులున్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటా

**(మొదటి పేజీ తరువాయి..)**

అమె అకస్మికంగా సందర్శించి రికార్డులను, పోలీస్ సిబ్బంది పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో సమస్య పరిష్కారం కాకపోతే డిఎస్పిని, లేకపోతే తనకు సంప్రదించవచ్చునని, ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తామని, అదే విధంగా ప్రతిరోజు రెండుగంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. పిటిషన్‌దారులు ధైర్యంగా తమను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్‌రేటు తగ్గించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ముఖ్యంగా పట్టణ కేంద్రాల్లో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, కేసులను త్వరితగతిన చేధించి సంబంధించిన నగలు, వస్తువులను రికవరీ చేయాలని అదేశించారు. పిటిషన్‌దారుల సూచన మేరకు కేసులను నమోదు చేసి సమగ్రగా విచారణ జరిపి దోషులకు శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లకు కౌన్సి లింగ్ ఇస్తున్నామని, వారి ప్రవర్తన బట్టి రౌడీషీటర్లను తొలగిస్తామన్నారు. మిర్యాలగూడ ఒన్‌టౌన్ పోలీస్‌స్ట్ షన్‌లో సిఐ, ఎస్‌ఐలు అందుబాటులో ఉన్నారని, వారి పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి, సిఐలు రాఘవేంద్ర, నిగిడాల సురేష్, ముత్తినేని సత్యనారాయణ, ఎస్‌ఐ సుధీర్‌కుమార్, ట్రాఫిక్ ఎస్‌ఐ కోటేష్, పోలీస్‌సిబ్బంది ఉన్నారు.

# బుద్ధవనం సందర్శించిన కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు బృందం

**(మొదటి పేజీ తరువాయి..)**

సందర్శించి పరిశీలించనున్నారు. సాగర్ సందర్శనలో భాగంగా ఈ బృందం నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించారు. అనంతరం నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని సందర్శించి బుద్ధ చరిత వనంలోని బుద్ధని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం బుద్ధచరిత వనం, ధ్యానవనం, స్తూపవనాని ్న సందరి ్శంచి మహాస్థూపాన్ని వీక్షించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం విశేషాలను వివరించారు. అనంతరం కృష్ణా రివర్ మెనేజ్‌మెంట్ బోర్డు సభ్యులు ఎ.అజయ్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ బుద్ధవనంలో మహాస్తూపం దానిలోని ధ్యాన మందిరం ఎంతో అద్భుతంగా ఉందన్నారు. వీరితో పాటు కృష్ణానది యాజమాన్య బోర్డు ఎస్ఈ అశోక్‌కుమార్, ఈఈలు శివప్రసాద్, రాఘవేంద్రరావు, సాగర్ డ్యాం మల్లికార్జున్‌రావు, డిఈలు సుదర్శన్‌రావు, శ్రీనివాస్, ఏఈ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగిరేలా కార్యకర్తలు కృషి చేయాలి

**చిట్యాల, ఫిబ్రవరి 07 (ప్రభాతవార్త)**

నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగిరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిజెపి నాయకులు శేపూరి రవీందర్ పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పార్టీ జెండాను ఎగురవేసి ప్రారంభించారు. నకిరేకల్ నియోజవర్గంలో ప్రతి బిజెపి నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని తెలియపరుస్తూ నకిరేకల్ నియోజకవర్గం కాషాయమయం కావాలని, అందుకు గాను ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహా మాట్లాడుతూ నియోజకవర్గంలో 25వ తేదీ వరకు నిర్వహించే శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్‌లను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కోకన్వీనర్ మాదూరి ప్రభాకర్‌రావు, పట్టణ ఇంచార్జి గోలి ప్రభాకర్, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాస



శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం, పల్లె వెంకన్న, కోల స్వామి, జిట్టా కృష్ణ, గంజి గోవర్ధన్, ఈదుదుల మల్లేష్, పట్టణ ఉపాధ్యక్షుడు పాల రవివర్మ, సలీం తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలంటూ భర్త ఇంటి ముందు భార్య ఆందోళన

**సూర్యాపేట, ఫిబ్రవరి 07 (ప్రభాతవార్త)**

తన భర్త ద్వితీయ వివాహం చేసుకున్నాడని తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నామా కల్పన విద్యానగర్‌లోని తన భర్త ఇంటి ముందు ధర్నా నిర్వహించారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం విద్యానగర్‌కు చెందిన నామా కిరణ్‌తో 2016లో కల్పనకు పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. తరువాత దంపతులు హైద్రాబాద్‌లో కాపురం పెట్టారు. ఈ దంపతులకు సంతానం కలగలేదు. కరోనా సమయంలో కల్పనకు కరోనా రావడంతో భర్తకు ఆమెకు మధ్య గొడవలు జరిగాయి. కరోనా వచ్చిందని భర్త వేధించడం మొదలు పెట్టాడని కల్పన తెలిపారు. అయితే నామా కిరణ్ ఇటీవల మోతె మండలం నామవరంకు చెందిన వాసా శారదను ద్వితీయ వివాహం చేసుకోవడంతో మంగళవారం నాడు భర్త ఇంటి ముందు కల్పన తల్లి, మహిళా సంఘాలతో కలిసి ఆందోళన



నిర్వహించారు. ఈ ధర్నాలో మహిళా సంఘం నాయకురాలు పిడమర్తి నాగేశ్వరి మాట్లాడుతూ నామా కల్పనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కల్పనను వివాహం చేసుకుని చట్టప్రకారం విడాకులు తీసుకోకుండానే ద్వితీయ వివాహం చేసుకున్న నామా కిరణ్‌పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# నెలాఖరులోగా గ్రౌండింగ్ చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

జిల్లాలో పరిపాలన అనుమతి మంజూరు చేసిన అన్ని సిసి రోడ్లు వెంటనే గ్రౌండింగ్ చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి మండల పరిషత్తు అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీరాజ్ ఏఈలు అదనపు ప్రోగ్రాం అధికారులతో వీడియో స్థానికసంస్థల అదనపు కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి లేబర్ మొబిలైజేషన్, నర్సరీలు, స్వచ్ఛ భారత్ మిషన్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్, సోషల్ ఆడిట్ రికవరీస్, తెలంగాణ క్రీడా ప్రాంగణం, తెలంగాణకు హరితహారం, బృహత్ పల్లె ప్రకృతి వనాల పనులు, సిసి రోడ్ల పురోగతిపై సమీక్ష



నిర్వహించినారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో 25మంది కూలీలు ఉపాధిహామీ పనికి వచ్చేలా తగు చర్యలు గైకొనాలని ఆదేశించారు. తెలంగాణ క్రీడా ప్రాంగణానికి మిగిలిన అన్ని గ్రామ పంచాయతీలలో భూములు గుర్తించాలని ఆదేశించారు. భూములు లభించిన చోట వెంటనే పూర్తి చేయాలన్నారు. బృహత్ పల్లె ప్రకృతి వనాలకు కూడామిగిలిన అన్ని గ్రామ పంచాయతీలలో భూములు గుర్తించాలన్నారు. సోషల్ ఆడిట్‌కు సంబంధించిన జరిమానాలను క్షేత్ర స్థాయి సిబ్బంది నుండి రికవరీ చేయాలని సూచించారు. జిల్లాలో అన్ని నర్సరీలలో 100% జర్మినేషన్ వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి కాలం వస్తున్నందున అన్ని నర్సరీలలో షేడ్ నెట్ అమర్చాలని ఆదేశించారు. నర్సరీలలో మొక్కలు ఏపుగా పెరగటానికి జీవామృతం తయారు చేసి మొక్కలకు పిచికారీ చేయాలన్నారు. వచ్చేవారం రోజుల్లో 50% ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ వసూలు చేసి ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈవీడియో కాన్ఫరెన్సులో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ప్రేమ్ కరణ్‌రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి కాళిందిని, జిల్లా పంచాయత్ అధికారి విష్ణువర్ధన్, పంచాయతీ రాజ్ ఈఈ తిరుపతయ్య, సహాయక పథక సంచాలకులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయల కల్పనకు కోట్లాది నిధులు

### నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)**

మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి చేయనున్నట్లు నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మంగళవారం నకిరేకల్ మండలంలోని ఓగోడులో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో రూ.77లక్షల వ్యయంతో పూర్తి చేసిన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చిరుమర్తి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా అనంతరం ఓగోడు, నడిగూడెం గ్రామాల్లో 20లక్షల సిసి రోడ్డు పనులకు, నడిగూడెం గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థ పటిష్టం చెయ్యడమే సిఎం కెసిఆర్ లక్ష్యమని, మొదటి నుంచి విద్యారంగంపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి ఉందన్నారు. పేదల సంక్షేమంకోసమే కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీఠ వేస్తోందని, రాజకీయాలకతీతంగా కేసీఆర్ గారికి అండగా ఉండాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి మాద ధనలక్ష్మినగేష్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, ఓగోడు సర్పంచి అబ్బగోని విజయలక్ష్మిశ్రీనివాస్‌గౌడ్, నడిగూడెం సర్పంచి మాద నాగరాజుగౌడ్, ఎంఇఓ మేక నాగయ్య, సదానందం పాల్గొన్నారు.



# సేవా కార్యక్రమాలకు అందిన అభినందన

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)**



పేద ప్రజలకు ఆసరాగా ఉంటూ విద్యారంగంలో అనేక మంది పిల్లలకు అండగా ఉండి వారి చదువులకు చేయూతనందించిన నార్కట్‌పల్లికి చెందిన నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కొయ్యడ లింగస్వామి గౌడ్ (టిజి.లింగం గౌడ్) కు అభినందనగా సినీ హీరో డా॥ సుమన్ తల్వార్ తో కలిసి నిర్వహిస్తున్న రాణి రుద్రమ దేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమి ఫౌండర్ లక్ష్మీ సామ్రాజ్యం గారు అభినందన పురస్కారం అందజేశారు. పేదలకు, ఆపన్నులకు మరిన్ని సేవా కార్యక్రమాలను అందజేయాలని కోరారు. కరోనా సమయంలో కూడా ఎంతో మందికి సహాయ సహకారాలను అందించడంతో పాటు అనేక చోట్ల పేద , అనాధ విద్యార్థులకు బిసి గురుకులాల్లో విద్యావకాశాలు కల్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేశారని వారిని కొనియాడారు.

# శంకర్‌రెడ్డి మృతి పట్ల సంతాపం

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)**



చెర్వుగట్టు దేవాలయ మాజీ డైరెక్టర్ మారుపాకల ప్రభాకర్ రెడ్డి తండ్రి శంకర్ రెడ్డి ఇటీవలి అకాల మరణం చెందగా ఆయన దశదిన కర్మకు హాజరయి నివాళులు అర్పించి వారి మృతి పట్ల సంతాపం తెలిపారు నల్లగొండ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి.ఆయన వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, చెర్వుగట్టు ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, గ్రామ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు అలుగుబెల్లి సత్తిరెడ్డి, బోయపల్లి శ్రీనివాస్, ముకల కరుణాకర్ రెడ్డి, రేగట్టె వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కట్టంగూర్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)**



రైతుల కొరకు ప్రభుత్వం ఏర్పాటుచేసే పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బీక్యానాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని పశువైద్యశాలలో లేగదూడలకు అందించే టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీక్యానాయక్ మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ పేరు సెల్లాసిస్ టీకా అని, దీనిని 4 మాసాల నుంచి 8మాసాలు ఉన్న లేగదూడలకు అందిస్తామని, రైతులు ఈ వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా 42 దూడలకు టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సైదులు, శివ, సుంకరబోయిన సైదమ్మ, గోపాల మిత్ర చెరుకు శ్రీనివాస్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త*

పట్టణంలోని 21వ వార్డు కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఎం స్కూల్‌లో కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా మున్సిపల్ కమీషనర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి అంధకారం అలుముకున్న పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనా న్నరు. రంగుల ప్రపంచాన్ని చూడలేని వారికి ఒక అవకాశంగా కంటి వెలుగు మారుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో పెట్టిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. కంటి వెలుగు వైద్య శిబిరం వద్ద ప్రజలతో మమేకమై అక్కడి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వీరేంద్రనాద్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, బీరవెల్లి ప్రతాప్‌రెడ్డి, వార్డు అధ్యక్షుడు వెంకట్ నారాయణ, యాతాకుల మధుబాబు, ఆరోగ్య విస్తరణాధికారి సాంబశివరావు, లింగయ్య, శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు మంగ, రూపవతి, అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాల ఉగ్రనరసింహస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ప్రత్యేక పూజలు

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త*



మండల పరిధిలోని యర్రవరం శ్రీ దూళ్లగుట్ట స్వయంభు వైకుంఠ బాల ఉగ్రనరసింహ స్వామి దేవాలయంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకుని ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయ కమిటీ, స్థానిక ప్రజలతో నూతన ఆలయ నిర్మాణం గురించి చర్చించారు. తన వంతుగా నూతన ఆలయ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. మార్చి 10న నిర్వహించే ఆలయ శంఖుస్థాపన కార్యక్రమానికి హాజరవుతానని ఆమె తెలిపారు. యర్రవరం గ్రామానికి ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషితో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి రూ. 10 లక్షలు, ఎంపి నిధుల నుండి రూ. 5 లక్షలు మంజూరు చేసినట్లు ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ ముందంజ

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త*

జాతీయ స్థాయిలో ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటీలు కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే ఇంజనీరింగ్ విద్యా సంస్థల ప్రవేశాల కోసం జరిగిన కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ మొదటి సెషన్ ఫలితాలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మంగళవారం విడుదల చేసింది. ఈ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ సంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. కళాశాలకు చెందిన వేమూరి రామ్‌చరణ్ 97.86 పర్సంటైల్, కర్నాటి మహాలక్ష్మి 97.63 పర్సంటైల్, ఎండి సానియా తబ్సుమ్ 97.39 పర్సంటైల్, ఉస్తేల సుఖేష్‌రెడ్డి 97.21, ఉయ్యాల అక్షర సమైక్య 96.56 పర్సంటైల్ సాధించారు. ఈ సందర్భంగా వాగ్దేవి విద్యా సంస్థల ఛైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో మెయిన్స్, అడ్వాన్స్‌డ్ ఫలితాలలో మా కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు పర్సంటైల్ సాధించినట్లు, ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, అధ్యాపకులు తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా కోదాడలో 2013లో స్థాపించిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ స్థాపించిన సంవత్సరం నుండి జాతీయ స్థాయిలో ఐఐటి, ఎన్ఐటి, నీట్ ర్యాంకులు సాధిస్తున్నామని ఈ సంవత్సరంలో మెయిన్స్, అడ్వాన్స్‌డ్, నీట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ ఆర్కె సార్, కెవికె సార్, ప్రసాద్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# పాదయాత్ర వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

*నడిగూడెం, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త*



గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 12న జనగాం జిల్లా పాలకుర్తి నుండి ప్రారంభమయ్యే పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రమైన నడిగూడెంలో సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం గ్రామపంచాయితీ కార్మికులు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న మాట్లాడుతూ మల్టీపర్పస్ వ్యవస్థను రద్దు చేయాలని, కార్మికుల వేతనాలను పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 17 రోజుల పాటు నిర్వహించే పాదయాత్రలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ వర్కర్స్ మండల కార్యదర్శి సిహెచ్. నాగరాజు, మధుసూదన్, శ్రీకాంత్, వెంకన్న, గురవయ్య, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త*



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, దాతలు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, అన్నదాతలు నీలా సత్యనారాయణ, అరుణాదేవి, ముస్కు ప్రకాష్‌రెడ్డి, పోలిశెట్టి ఇందిర, బొట్ల కృష్ణ, శ్రీరంగం సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, అప్పారావు, వాసు, రామారావు, ఓవి, భక్తులు, వెంపటి మధుసూదన్, గాదంశెట్టి శ్రీనివాస్, పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, గరిడేపల్లి లక్ష్మణ్‌రావు, చల్లా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేజనా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త*




ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సర్వేజనా ఫౌండేషన్ చేయూతను అందించడం అభినందనీయమని కట్టసాయి భవాని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి అన్నారు. మంగళవారం పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్‌ను ఫౌండేషన్ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి చదివే విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్నందున ఇటువంటి స్టడీ మెటీరియల్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. విద్యార్థులు దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. అడగకుండానే తమ పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందించిన ఫౌండేషన్ ఛైర్మన్ బండారు కవితారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎంఎల్ఎన్‌రెడ్డి, ప్రసాద్, జనార్ధన్, ఉపాధ్యాయులు సలీమా, పుణ్యవతి, మీనాక్షి, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు రక్షణ గోడల నిర్మాణ పనులు

*నడిగూడెం, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త*



మండలంలోని చాకిరాల ఎన్నెస్పీ కాలువ బ్రిడ్జి వద్ద ఎట్టకేలకు రక్షణ గోడల నిర్మాణ పనులు చేపట్టారు. 2018వ సంవత్సరంలో వాహనం సాగర్ ఎడమ కాలువలో పడిపోవడంతో ఆరుగురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. నాటి నుండి రక్షణ గోడలు నిర్మించాలని అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ స్పందన కొరవడింది. బ్రిడ్జి వద్ద మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఏ మా త్రం అప్రమత్తంగా ఉన్నా సాగర్ ఎడమ కాలువలో పడిపోక తప్పదు. తెలియని వారు ప్రయాణించే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ నేపథ్యంలో అధికారులు స్పందించి ప్రమాదం సంభవించిన చోట రక్షణ గోడల నిర్మాణ పనులు చేపట్టారు.

# కళ్లద్దాల పంపిణీ

*నడిగూడెం, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త*

18 సంవత్సరాలు నిండిన వారంతా కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. మండలంలోని కాగిత రామచంద్రాపురం గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. పలువురికి కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఎంతో మంది కంటి చూపుతో భాదపడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పథకాన్ని ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపిటిసి గార్లపాటి మాలతి శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్ నాగేశ్వర రావు, ఎంపీడీవో యర్రయ్య, వైద్యాధికారులు లక్ష్మీప్రసన్న, అనిత, ఎంపీవో లింగారెడ్డి, ఆరోగ్య సిబ్బంది గీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## గొర్రెల పంపిణీపై అవగాహన సదస్సు

చండూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



గొర్రెల పంపిణీ పథకంపై మంగళవారం మండల కేంద్రంలోని భవాని ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, నాంపల్లి, మర్రిగూడ మండలాలకు చెందిన యాదవ సంఘ నాయకులు, లబ్ధిదారులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ యాదవులకు గొర్రెల కొనుగోలు కోసం వారి అకౌంట్‌లోని డబ్బును ఎలా తీసుకోవాలో వివరించారు. అలాగే ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వాళ్లే గొర్రెలు అమ్మిన వారికి చెక్కులను అందజేయాలన్నారు. యాదవులకు గొర్రెల పంపిణీపై ఉన్న అపోహలు, సందేహాల పట్ల అవగాహన కల్పించారు. ఎలాంటి పైరవీలు లేకుండా లబ్ధిదారులు గొర్రెలను కొనుగోలు చేయవచ్చని అన్నారు. గొర్రెలు తీసుకువచ్చే క్రమంలో కిలోమీటర్లకు ఎంత డబ్బు అవుతుందో ఆ డబ్బును కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో దూదిమెట్ల బాలరాజుయాదవ్, ఎంపిపిలు, జడ్పీటీసిలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నియోజకవర్గానికి మహర్ధశ కల్పించేందుకు నిరంతర కృషి

మునుగోడు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మునుగోడు నియోజకవర్గానికి మహర్ధశ కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎలగలగూడెంలో రూ. 30 లక్షల నిధులతో సీసీ రోడ్లు, రూ. 20 లక్షలతో గ్రామపంచాయితీ భవనానికి ఆయన శంఖుస్థాపన చేశారు. అదే విధంగా కచలపురంలో రూ. 30 లక్షలతో సీసీ రోడ్లు, రూ. 20 లక్షలతో గ్రామపంచాయితీ భవనం, రావిగూడెంలో రూ. 20 లక్షలతో గ్రామపంచాయితీ భవనాలకు ఆయన శంఖుస్థాపన చేశారు. మునుగోడు పట్టణంలో రూ. 1.50 కోట్ల విలువ గల సీసీ రోడ్లు, డ్రైనేజి నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి జగదీష్‌రెడ్డి, ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో మునుగోడుకు మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహావీర్ ఫుడ్ కోర్టును ప్రారంభించిన మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

విద్యానగర్‌లో 44వ వార్డ నందు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి పిశిక వీరయ్య ఆధ్వర్యంలో పలువురు వ్యాపారులు కలిసి ఏర్పాటు చేసిన మహావీర్ ఫుడ్ కోర్టును మంగళవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కస్టమర్‌లకు అన్ని రకాల ఆహార పదార్థాలు ఒకేచోట లభించే విధంగా ఫుడ్‌కోర్టు ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. విద్యానగర్‌లో ఎంజీరోడ్ జ్యోతిరావ్ పూలే విగ్రహానికి సమీపంలో ఏర్పాటు చేసిన మహావీర్ ఫుడ్ కోర్ నందు టీ, టిపిన్, చాట్ బండార్, బిర్యానీ, మీల్స్, కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్‌లు ఒకే చోట లభించే విధంగా వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేశారు.



## కళ్యాణలక్ష్మి పథకం దేశానికే ఆదర్శం

శాలిగౌరారం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు దేశానికే ఆదర్శమని, దేశంలోని 28 రాష్ట్రాల్లో ఇలాంటి పథకం ఎక్కడా లేదని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రజలందరూ ఏదో ఒక విధంగా పొందు తున్నారన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఊట్కూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మహంకాళి అమ్మవారి ఆలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా మంజూరైన 73 చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన జంగిడి మల్లేష్, లింగంపల్లి దాసు కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన బండి చంద్రయ్య ఇటీవల మృతిచెందడంతో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసి ఎర్ర రణీలా, పిఎసిఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, వైస్ ఎంపిపి కందుల అనిత, స్థానిక సర్పంచ్ బట్ట హరిత వీరబాబు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, గుండా శ్రీనివాస్, కట్ట వెంకటరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

వేసవి కాలం సమీపిస్తుండడంతో పట్టణంలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి రాకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ కెవి రమణాచారి సంబంధిత మున్సిపల్ అధికారులకు సూచించారు. మంగళవారం మున్సిపల్ ఇంజనీర్లతో కలిసి పట్టణంలోని వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సరఫరాకు సంబంధించి విధిగా రికార్డులలో నమోదు చేయాలని సూచించారు. ట్యాంకులను, పైపులను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలని సూచించారు. అనంతరం ఎనిమల్ బర్త్ సెంటర్‌ను తనిఖీ చేసి అక్కడి సిబ్బందితో మాట్లాడారు. పట్టణంలోని వివిధ వార్డులలో ఉన్న శునకాలను పట్టుకుని ఆపరేషన్ చేసి విడిచి పెట్టాలని ఆదేశించారు. యానిమల్ బర్త్ సెంటర్‌ను శుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం



డిఆర్‌సి సెంటర్, వర్మి కంపోస్టు సెంటర్‌ను కూడా తనిఖీ చేశారు. తడి, పొడి చెత్తతో తయారు చేసిన స్వచ్ఛమైన ఎరువును నల్లగొండ మున్సిపాలిటీలో కిలో రూ. 10 చొప్పున విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాములు, డీఈ వెంకన్న, ఏసీపీ నాగిరెడ్డి, ఏఈ దిలీప్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మూర్తిజ, హరితహారం, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో నేరవేరిన వందల పడకల ఆసుపత్రి కల

తుంగతుర్తి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

నియోజకవర్గ కేంద్రమైన తుంగతుర్తిలో ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుప్రతిగా మార్చి ఈ ప్రాంత ప్రజలకు పూర్తి వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేయాలని ప్రజలు ఎంతో కాలం కోరుచున్నారు. అట్టి కలను స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ గత ఎన్నికల ముందు వంద పడకల ఆసుప్రతిగా మారుస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి హామీని ఆయన నేడు ముఖ్యమంత్రితో చర్చించి వంద పడకల ఆసుప్రతికి సంబంధించిన జీవోను విడుదల చేయించారు. గతంలో ఇక్కడ వైద్య సేవలు పూర్తిగా అందుబాటులో లేకపోవడంతో వైద్య సేవలు పొందేందుకు ఖమ్మం, సూర్యాపేట, హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది దీంతో పేద ప్రజలు ఆర్థిక వ్యవ ప్రయాసలకు ఓర్చి ఇబ్బందులు పడుచుండేవారు. ఇట్టి వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు కోసం నూతన భవనం నిర్మాణం, మౌలిక వసతుల కోసం రూ. 40 కోట్లకుపైగా మంజూరు చేసినట్లు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఈ ప్రాంత ప్రజలు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌కి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. దీంతో ఆసుపత్రి రూపురేఖలు పూర్తిగా మారి పేద ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా స్థానిక శాసనసభ్యులు కృషితో అసంపూర్తిగా ఎస్సారెస్పీ కాల్వలకు నిధులు మంజూరు చేయించి కాల్లలకు మరమ్మతు చేసి ఈ ప్రాంత రైతాంగానికి రెండు పంటలకు నీల్లు ఇస్తుండడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏ తుంగతుర్తిలో వంద పడకల ఆసుపత్రి మంజూరు చేయడం పట్ల భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజలు పూర్తి వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

## దిశ గ్రామీణ అభివృద్ధి సేవా సంస్థ ఆద్వర్యంలో పలువురికి సన్మానం

అర్వపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



నల్గొండ జిల్లాలోని వివిధ కోర్టులలో క్రిమినల్ కేసులో అవసరమైన ముద్దాయిలకు న్యాయ సాయం అందించేందుకు ప్రధాన న్యాయ సహాయ న్యాయవాదిగా నిమ్మల భీమార్జున్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర న్యాయ సేవాది కార సంస్థ కార్యదర్శి జిల్లా జడ్జ్‌బీఎస్ జగ్జీవన్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. బాద్యతలు చేపట్టిన కౌన్సిల్ డిప్యూటి లీగల్ డిపెన్స్ కౌన్సిల్ మిరి యాల లెనిన్ బాబు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిపెన్స్ టీవీ ప్రసాద్, మామిడి ప్రమీలను మంగళవారం దిశ గ్రామీణాభివృద్ధి సేవా సంస్థ ఆద్వ ర్యంలో దిశ గ్రామీణ అబివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ గొల్లబోయిన అంబేద్కర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అద్యక్షులు మోత్కూర్ శ్రీని వాస్, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా కోశాదికారి మిరియాల వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సేవ చేయడమే లక్ష్యం: ఐలయ్య

ఆలేరుటౌన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

ఆలేరు నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో నాయి బ్రహ్మణులు కంటింగ్ పేవింగ్ సంబంధించిన కిట్టుల పంపిణీ చేశారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ప్రజలకు కోసం ప్రజల సంక్షేమ కోసం సేవకుడిగా పనిచేస్తారని అన్నారు. ఆలేరు ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అద్యక్షురాలు నీలం పద్మ, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నీలం వెంకటస్వామి, ఎమ్మెస్ విజయ్‌కుమార్, ఎక్స్ ఎంపీటీసీ ఎండి జైహింద్ సీనియర్ నాయకుడు, ఎగిడి యాదగిరి, ఎంగిడి మల్లయ్య, కూల నరసింహులు, సుక్క రామస్వామి, పర్రె రమేష్, కలకుట్ల లోకేష్, సుంకరి విక్రమ్ , ఎండి మఖసుద్, ఎండి జావిద్, ఎండి బాబా రాపోలు, విక్రమ్ బొంత మధు, నాయి బ్రాహ్మణ అధ్యక్షులు కాసుల బాద శివ, ఉపాధ్యక్షులు రాము లక్ష్మణ్, క్రిష్ణయ్య, కాసులబాద శ్రవణ్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా డబల్‌బెడ్ రూముల ఇండ్ల పంపిణీ

## తహశీల్దార్ రామకృష్ణ వెల్లడి

ఆలేరుటౌన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

డబల్‌బెడ్ రూముల ఇండ్లను పారదర్శకంగా పంపిణీ చేయడం జరుగుతుందని, అందులో ఎలాంటి అనుమానాలకు తావులేదని తహశీల్దార్ రామకృష్ణ తెలిపారు. మంగళవారం ఆలేరు తహశీల్దార్ కార్యాలయంలో బిహెచ్‌కె ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై అఖిలపక్ష పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పి. రామకృష్ణ మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో 64 డబల్‌బెడ్ రూం ఇండ్లు నిర్మానం పూర్తి అయి పంపిణీకి సిద్దంగా ఉన్నాయని చెప్పారు. డబల్‌బెడ్‌రూం ఇండ్ల కొరకు సుమారు 550 మంది దరఖాస్తు చేసుకున్నారని వారిలో అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ప్రతి 20 మందికి ఒక మండల స్థాయి అధికారి విచారణ చేసి జాబితా తయారు చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా పూర్తి విచారణ అనంతరం అఖిలపక్ష పార్టీ నాయకుల ద్వారా మరొకసారి స్క్రూటిని నిర్వహించిన అనంతరం గ్రామసభ ద్వారా లబ్ధిదారుల తుది జాబితా ప్రకటించడబడుతుందని చెప్పారు. అందువల్ల అర్హులైన వారికి డబల్‌బెడ్‌రూం ఇండ్లు వస్తాయని, లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా



జరుగుతుందని అందులో ఎలాంటి సందేహామం లేదని అన్నారు. ఈ సమావేశంలో చైర్మన్ వస్పరి శంకరయ్య, కౌన్సిలర్లు అఖిలపక్ష పార్టీల నాయకులు, పలు ప్రజాసంఘాల నేతలు, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి పెద్దపీట బీఆర్ఎస్ విద్యార్థి విభాగం

## పట్టణ అధ్యక్షులు బింగి గణేష్

ఆలేరుటౌన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2022/23 సంవత్సరంలో విడుదల చేసిన రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 19093 కోట్లు కేటాయించడం పట్ల ఆలేరు పట్టణ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అద్యక్షులు బింగి గణేష్ హర్షం వ్యక్తం చేస్తూ, ఈ సందర్భంగా స్థానిక విలేకరితో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం ఇప్పటికే మన ఊరు మనబడి కార్యక్రమంతో నియోజకవర్గంలోని అన్ని స్కూళ్లను అభివృద్ధి పరిచిందని ప్రతి మండలానికి స్టేడియంలో డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, ఏర్పాటు చేసి విద్యారంగ పట్ల ప్రత్యేక శ్రద్ద వహిస్తుందని తెలిపారు. రానున్న కాలంలో అన్ని మండలాల్లో గురుకుల పాఠశాలను పూర్తిచేసి ఉచిత కేజీ టు పీజీ విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మందల వద్ద సిసి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలి

బీబీనగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



బీబీనగర్ మండల కేంద్రంలో జమీలాపేట, రాయరావుపేట, నేమురగొమ్ముల గ్రామాల్లో గొర్రెలు, మేకల దొంగతనాలపై గొర్రెల కాపరుల సంఘం మండల అధ్యక్షులు సోము రమేష్ కురుమ ఆద్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ సైదులు హాజరై మాట్లాడుతూ పెంపంక దారులు ఒకే దగ్గర గొర్ల షెడ్లు ఏర్పాటు చేసుకుని మందల వద్ద సిసి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గతంలో దొంగతనాలు ఇండ్లల్లో జరిగేవని, ప్రస్తుతం దొంగలు గొర్రెలు, మేకలు, బర్రెలు దొంగతనాల వైపు రూటు మార్చారన్నారు. గొర్రెల మంద వద్ద కుక్కలను పెంచుకోవాలని సూచించారు. సోము రమేష్ మాట్లాడుతూ గొర్ల మంద వద్ద ఒకప్పుడే తొడేళ్లతో బాద ఉండేదని, ఇప్పుడు దొంగల బెడద ఉందన్నారు. మందల వద్ద అనుమాని వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జమీలాపేట సర్పంచు కొమ్మిడి ప్రేమలత సుభాష్‌రెడ్డి, ఎంపిటిసి విజయలక్ష్మీ పాండుగౌడ్, ఉప సర్పంచు తప్పురాబోయిన శ్రీకాంత్ యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు చినాల రామయ్య, వంగూరి మహేష్, చినాల పెద్ద గొల్ల బాలయ్య, వార్డు సభ్యులు నరసింహా, ఎల్లయ్య తదితరులున్నారు.

# ట్రిపుల్ ఆర్ భూ సర్వేను అడ్డుకున్న రైతులు

చౌటుప్పల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలంలో ట్రిపుల్ ఆర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న సన్న, చిన్న కారు రైతులకు ప్రతా ్యమ్నయంగా భూములను కేటాయించిన తర్వాతే భూ సర్వే చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూర్గు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ట్రిపుల్ నిర్మాణంలో భూ సేకరణలో భాగంగా సర్వే చేసేందుకు సింగరాయిచెర్వు, మందోళ్లగూడెం, తూర్పుగూడెం, కుంట్లగూడెం, నేలపట్ల తదితర గ్రామాలకు వచ్చిన రెవిన్యూ, భూ సర్వే అధికారులను క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో సన్న, చిన్నకారు రైతులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేక మంది సన్న, చిన్న కారు రైతులు ఉన్నారని, వారికి ఉన్న ఎకరం, రెండు ఎకరాల్లో జీవనోపాది కోసం కోళ్ల ఫారాలు, పశువుల కొట్టాలు ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందుతున్నారన్నారు. ట్రిపుల్ ఆర్ నిర్మాణం మూలంగా ఈ ప్రాంత చిన్న, సన్నకారు రైతులు జీవనోపాది కోల్పోవడంతో పాటు వారి కుటుంబాలు వీధిపాలౌతుందన్నారన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రత్యామ్నయంగా భూములను కేటాయించాలని, లేదా ట్రిపుల్ ఆర్ అలాట్‌మెంట్‌ను మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంద బాల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, భారతమ్మ, లక్ష్మీనర్సమ్మ, నిర్మల, మునగాల వెంకట్‌రెడ్డి, వెల్గ నర్సిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వల్లూరి బోగయ్య, బక్క సురేష్, రాములు, పబ్బు అశోక్ తదితరులున్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రబుత్వం ప్రతిష్మాకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జడ్పిటీసీ కందాల దామోదర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల పరిదిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు కళ్ల పరీక్షలు చేయించుకుని కావలసిన మందులను అవసరమైన అద్దాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, ఎంపీటీసీ గాడుదల రజిత లింగరాజు, మండల వైధ్యాదికారి ఆశ్రీత, ఎంపీడీఓ ఇందిరా, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ క్షేమం కొరకు ప్రత్యేక ప్రార్ధనలు

నూతనకల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



తుంగతుర్తి నియోజకవర్గ క్షేమం కొరకు ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు. క్రైస్తవ నాయకులు మంగళవారం మండల పరిధిలోని పెదనిమిల గ్రామంలో విశ్వాస ప్రార్థన మందిరం నందు మండల పాస్టర్స్ పెలోసిప్ అధ్యక్షులు పాస్టర్ మార్కు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా పాస్టర్స్ పెలోషిప్ ప్రధాన కార్యదర్శి పాస్టర్ చంద్రశేఖర్, నియోజకవర్గ అద్యక్ష ప్రధాన కార్యదర్శులు పాస్టర్ శాంసన్, పాస్టర్ బాబురావు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్టంలో క్రైస్తవులపై దాడులు చేయ ప్రయత్నం భవిష్యత్తులో జరనుందని , అందుకొరకై క్రైస్తవ నాయకులు, సంస్థలు ఐక్యం గా ఉండాలని కోరారు. రాజ్యాంగం ప్రకారం సర్వ మతాలు సమానమేనని కానీ, కొన్ని విచ్చిన శక్తులు క్రైస్తవులను అణచివేసేందుకు కుట్రలు పన్నుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పాస్టర్లు స్టీపెన్ డేవిడ్ వీరేస్, రాబర్ట్ సురేష్, ఎలియాజ్, తొమ్మిది మండలాల అద్యక్ష కార్యదర్శులు, మండలంలోని అన్ని గ్రామాల పాస్టర్లు పాల్గొన్నారు.

# ఎస్.లింగోటంలో 'దివీస్' ఉచిత పశువైద్య శిబిరం

చౌటుప్పల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



చౌటుప ్పల్ మండల వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధితో పాటు మూగ జీవాలు, పాడి పశువుల సంక్షేమం కోసం దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని వైఎస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య అన్నారు. దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం సహకారంతో ఎస్.లింగోటం గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥ పృధ్వీరాజ్ ఆద్వర్యంలో వైద్య బృందం 107 ఆవులు, 165 గేదెలు, 950 మేకలు, గొర్రెలకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, గ్రామస్తులు, పశువైద్య సిబ్బంది తదితరులున్నారు.

# సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

చౌటుప్పల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మధ్యాహ్న భోజన కార్మికులకు సిఎం కేసిఆర్ గౌరవ వేతనాన్ని రూ.3 వేలకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఆద్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వెంకటేశం యాదవ్, స్థానిక కౌన్సిలర్ బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, సీతారామాలయ దేవస్థానం చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, కార్మిక సంఘం నాయకులు ఊదరి వరలక్ష్మి, గోశిక కృష్ణ తదితరులున్నారు.



## వావిళ్లపల్లి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలి : జనసేన

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం నుంచి వావిళ్లపల్లి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ జనసేనా పార్టీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గోకుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వావిళ్లపల్లి నుంచి నారాయణపురం వరకు మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపురం నుంచి వావిళ్లపల్లి వరకు సరైన రోడ్డు లేక ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ప్రజా సమస్యలపై జనసేనా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం నాయకులు మెగావత్ బద్రి రాజు, లింగస్వామి, శంకర్, వనం కిరణ్, గోని, శ్రీకాంత్ తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని కెజిబివి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వి.వెన్నెల రాష్ట్ర స్థాయిలో వ్యాయమ క్రీడల విభాగంలో 1600 మీటర్ల పరుగు పందెంలో విజయం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యింది. బీహార్‌లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు హాజరు అయ్యేందుకు ఆమెకు ఆర్థిక స్తోమత లేకపోవడం తెలుసుకున్న పాలకుర్ల శివయ్య ఫౌండేషన్ ఛైర్మన్ పాలకుర్ల మురళి తనవంతు సహాయంగా సమకూర్చిన రూ.3 వేల నగదును మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ భవానీ, పిఇటి పి.అనిత, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ

అర్వపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు నర్సింగ్ దుర్గయ్య తల్లిదండ్రులైన అనసూయ, సోమయ్యల జ్ఞాపకార్థం మంగళవారం జాజిరెడ్డిగూడెం శాఖ గ్రంథాలయానికి 10000 వేల రూపాయలు విలువ గల 22 పోటీ పరీక్షల పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ శ్రీనివాస్, దాసరి సోమయ్య, దుర్గయ్య, వెంకటేస్, వెంకటేశ్, కోటమర్తి వెంకన్న, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా సంగెపు గణేష్

నాంపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలానికి చెందిన సంగెపు గణేష్‌ను నియమిస్తూ మంగళవారం జారీ చేశారు. జాతీయ చేనేత ఐక్యవేదిక ద్వారా చేనేత కార్మికుల సమస్యలపై వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని గణేష్ తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా గణేష్ నియామకం పట్ల జాతీయ చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు తిరందాసు వేణుగోపాలరావు తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## ఛలో అసెంబ్లీని జయప్రదం చేయండి

చౌటుప్పల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

యాదవుల సంక్షేమాన్ని విస్మరించిన టిఆర్ఎస్ ప్రభుత్వంకు తగిన బుద్ది చెప్పాలని రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు చిలుకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. యాదవుల హక్కుల సాదన కోసం ఈ నెల 8న చేపట్టిన ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక మల్లన్నస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓట్ల సమయంలో యాదవులను వాడుకుంటూ వారి సంక్షేమాన్ని విస్మరించారన్నారు. అదిక సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు ఆవుల ఏసుదాసు, మెండె బుచ్చయ్య, మార్గం నర్సింహా, లింగస్వామి, వెంకటేశం, నల్ల రాజు తదితరులున్నారు.

## నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

చౌటుప్పల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



వాహన వినియోగదారులు వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండా, ఉన్న ప్లేట్లల్లో కొన్ని నెంబర్లను తొలగించి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సిఐ కెవి.విజయ్ కుమార్ అన్నారు. పంతంగి టోల్‌గేట్ వద్ద మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్లు లేకుండా నడుపుతున్న ముగ్గురిపై కేసులు నమోదు చేసి మరో 30 మంది వాహనదారులను పట్టుకుని నెంబర్ ప్లేట్లు సరిగ్గాలేని వారికి జరిమానాలు విధించామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ మోహన్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులున్నారు.

## ట్రాక్టర్ బ్యాటరీల చోరీ

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి ట్రాక్టర్ల బ్యాటరీలను చోటీ చేశారు. గత వారం రోజుల్లో మండలంలోని జనగాం గ్రామంలో సైతం ట్రాక్టర్ల బ్యాటరీలను చోరీ చేసిన విషయం మరువక ముందే పుట్టపాక గ్రామంలో చోరీ జరుగడంతో ట్రాక్టర్ యజమానులు భయాందోళనకు గురౌతున్నారు. ఈ విషయంపై పోలీసులు గ్రామాల్లో గస్తీలు నిర్వహించి బ్యాటరీల చోరీకి పాల్పడుతున్న ముఠాను పట్టుకోవాలని కోరుతున్నారు. గుర్తు తెలియని వాహనాలు, వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## ఘనంగా గరోడోత్సవం

అర్వపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహాస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి గరుడోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను గరుడ వాహనంపై పురవీదుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు విఖనస లక్ష్మీ నరసింహాచార్యులు, రాంబాబు, అయ్యంగార్, యోగానంద దీక్షితులు, పవన్‌కుమార్, స్థానాచార్యులు, భరతాచార్యులు, వెంకట నరసింహాచార్యులు బక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరి ఫౌండేషన్ సహకారంతో బోర్ మోటార్ ఏర్పాటు

చండూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మండల పరిధిలోని పుల్లెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం కస్తూరి ఫౌండేషన్ సహకారంతో బోర్ మోటార్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాపోలు లక్ష్మీనారాయణ, సిబ్బంది మాజిద్, శ్రీను, సబిత, మమత, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

చిట్యాల, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు శివనేనిగూడెం మహాలింగేశ్వరస్వామి దేవస్థాన పుణ్యభూమిలో సర్వే నెంబర్ 3లో 44 ఎకరాల 8 గుంటల పుణ్యభూమి విస్తీర్ణం గల చెరువులు అక్రమంగా దర్గా నిర్మాణం చేపడుతున్న వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన మహాలింగం యాదవ్, బిజెపి పట్టణ అధ్యక్షులు కూరెళ్ల శ్రీను, పొట్లపల్లి నర్సింహ, బిజెపి మండల అధ్యక్షుడు పల్లె వెంకన్న, మాస శ్రీనివాసులు, జిట్టా కృష్ణ, కోల స్వామి, గంజి గోవర్ధన్, మైల ప్రవీణ్‌కుమార్, అభినవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా బిఆర్ఎస్ : ఎమ్మెల్యే చిరుమర్తి

చిట్యాల, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త



నిరుపేదల పాలిట అండగా ముఖ్యమంత్రి కెసిఆర్ పలు సంక్షేమ పథకాలు చేపడుతున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందన్నారు. తెలంగాణలో మాదిరిగా తమకు కూడా సంక్షేమ పథకాలు అందాలంటే కెసిఆర్ ఢిల్లీ పీఠాన్ని అధిష్టించాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. మంగళవారం స్థానిక ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన 84 మంది లబ్దిదారులకు రూ. 75 లక్షల విలువ గల కళ్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునీత వెంకటేష్‌గౌడ్, జడ్పీటీసి సుంకర ధనమ్మలతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ. 26 వేలు విరాళం

నడిగూడెం, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాతలు ముందుకు వచ్చి మంగళవారం విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన వందనపు సూర్యప్రకాష్‌రావు, భారతమ్మ దంపతులు రూ. 26,111 విరాళాన్ని ట్రస్టు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, పసుపులేటి భిక్షం, భోనగిరి ఉపేందర్, బొల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ పాఠ్య పుస్తకాల పంపిణీ

*నడిగూడెం, ఫిబ్రవరి 07 (ప్రభాతవార్త)*



మండలంలోని రత్నవరం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు సర్వేజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం డిజిటల్ పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్‌పర్సన్ కవిత అమరేందర్‌రెడ్డి, సభ్యులు ఎంఎల్ఎన్‌రెడ్డి, సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. విద్యార్థులంతా బాగా చదువుకుని వార్షిక పరీక్షల్లో 10 జిపిఎ సాధించాలన్నారు. పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి, ఎస్ఎంసి చైర్మన్ వీరబాబు, ఉపాధ్యాయులు చందులాల్, బ్రహ్మం, రాజు, శంకర్, రజిని, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి

*మునగాల, ఫిబ్రవరి 07 (ప్రభాతవార్త)*

వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా చేయడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి 24 గంటల కరెంట్ అందించడంలో పూర్తిగా విఫలమైందని, విద్యుత్ కోతలు అధికం కావడంతో సాగు చేసిన పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి దాపురించిందన్నారు. ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందని ఆరోపించారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు నష్టాల పాలవుతున్నారన్నారు. పూర్తి స్థాయిలో విద్యుత్ సరఫరాను అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని సూచించారు.

## బీసీ సంక్షేమ బడ్జెట్‌ను రూ. 20 వేల కోట్లకు పెంచాలి

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)*

అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు కేవలం రూ. 6229 కోట్లు మాత్రమే కేటాయించారని, రాష్ట్ర జనాభాలో 52 శాతం ఉన్న బీసీలకు ఇది ఏ మూలకు సరిపోతుందని, దీని రూ. 20 వేల కోట్లకు పెంచాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దుదుకు లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ గురుకులాలకు పక్కా భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, అదే విధంగా వారికి ఫీజురీఎంబర్స్‌మెంట్ రాక కళాశాలల్లో ఈ ఫీజు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. బీసీ కార్పోరేషన్లకు నిధులు లేక ఎవరికీ రుణాలు ఇవ్వలేకపోతున్నాయని ఈ చందాన ఇన్ని సమస్యలుంటే కేవలం రూ. 6229 కోట్లు మాత్రమే కేటాయించడం సరైంది కాదని దీనిని పునఃసమీక్షించి రూ. 20 వేల కోట్లకు పెంచి సమస్యలన్నింటిని పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## అగ్నివీర్‌కు ఎంపికైన 25 మంది ఎన్‌జి కళాశాల విద్యార్థులు

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)*

నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 25 మంది విద్యార్థులు అగ్నివీర్‌లో ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ చదువుతూనే అగ్నివీర్‌కు ఎంపిక కావడం, వారిలో కూడా ఎక్కువ శాతం మంది ఎన్‌సిసి విద్యార్థులే ఉన్నారని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అగ్నివీర్ మొదటి రిక్రూట్‌మెంట్‌లోనే కళాశాలకు చెందిన 25 మంది విద్యార్థులు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా అగ్నివీర్‌కు ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసన్నకుమార్, యాదగిరిరెడ్డి, దుర్గాప్రసాద్, వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్, యాదగిరి, వెంకటేశ్వర్లు ఉన్నారు.



# కార్మికుల సమస్యల పరిష్కారానికై పోరుకు సిద్ధం

### మల్టీపర్పస్ వర్కర్స్ వ్యవస్థ విధానం రద్దుకు డిమాండ్
### 17 రోజులు కొనసాగనున్న పాదయాత్ర
### లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

*నడిగూడెం, ఫిబ్రవరి 07 (ప్రభాతవార్త)*

కొంత కాలంగా గ్రామపంచాయితీ కార్మికులు సమస్యలతో సతమతమవుతున్నారు. ఎన్ని పోరాటాలు చేసినా సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. ముఖ్యమంత్రికి, మంత్రులకు ఎన్ని వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేకపోవడంతో కార్మికుల సమస్యల పరిష్కారానికై సిఐటియు మరోసారి పోరుకు సిద్ధమవుతుంది. ఈ నెల 12న జనగామ జిల్లా పాలకుర్తిలో సిఐటియు ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 28న హైదరాబాద్‌లో ఇందిరాపార్కు వద్ద యాత్ర ముగియనుంది. 17 రోజుల పాటు 300 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టి పాలకుల కళ్లు తెరిపించేందుకు సిఐటియు నాయకులు కార్యాచరణ రూపొందించారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సిఐటియు నాయకులు ప్రచారం చేపట్టారు. కరపత్రాలు, వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్నారు. ఏళ్ల తరబడి సమస్యలు పరిష్కారం కాకపోవడం, కనీస వేతనాలు చెల్లించకపోవడం, అర్హులైన కార్మికులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వకపోవడం, స్థలం ఉన్న వారికి ఆర్థిక సహాయం ఇవ్వాలని చేపట్టిన ఆందోళనలకు ప్రభుత్వం స్పందించక పోవడంతో తిరిగి సిఐటియు పోరుకు సిద్దమవుతుంది. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చింది. ఈ కోడ్‌లు గ్రామపంచాయితీ సిబ్బందికి కార్మిక చట్టాలు వర్తించకుండా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని సిఐటియు నాయకులు ఆరోపిస్తూ ఆందోళన చేసేందుకు సమాయాత్తమవుతున్నారు. ఎంతో కాలంగా కనీస వేతనాలు రూ. 26 వేలు ఇవ్వాలని కార్మిక సంఘాలు పోరాడుతుంటే కేంద్ర ప్రభుత్వం నెలకు రూ. 4628 కనీస వేతనం నిర్ణయించిందని ఆవేదన చెందుతున్నారు. నాలుగు లేబర్ కోడ్‌ల ఫలితంగా పిఎఫ్, ఇఎస్ఐ తదితర కార్మిక చట్టాలు సంక్షేమానికి నోచుకోని దుస్థితికి కార్మికులు నెట్టివేయబడ్డారని నాయకులు అంటున్నారు. గ్రామపంచాయితీ ఉద్యోగుల కార్మికుల సర్వీస్ క్రమబద్ధీకరించి కనీస వేతనం నిర్ణయించాలని ఎంతో కాలం పోరాటం చేస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం జీవో 51 జారీ చేసి మల్టీపర్పస్ కార్మిక వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఒక్కొక్క కార్మికుడికి నెలకు రూ. 8500 వేతనం నిర్ణయించింది. నెలవారీగా వేతనాలు కూడా చెల్లించడం లేదు. నాలుగు లేబర్ కోడ్‌ల కారణంగా గ్రామపంచాయితీ కార్మికుల జీవనం దుర్భరంగా తయారైంది. పాలకుల విధానాలపై పోరు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనాలు నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ వర్కర్స్ వ్యవస్థను రద్దు చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారం పారిశుద్య కార్మికులకు రూ. 15,600, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ. 19,500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ. 22,750 వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలి. యాక్టు 2/94ను రద్దు చేసి గ్రామపంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి. దళిత బంధు పథకాన్ని అమలు చేయాలి. తదితర సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, సిఐటియు డిమాండ్ చేస్తూ పాదయాత్రను ప్రారంభించనుంది. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షుడు పాండు, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతిరెడ్డి పలువురు సిఐటియు నాయకులు ఈ నెల 12న పాలకుర్తిలో పాదయాత్రను ప్రారంభించనున్నారు. ఈ నేపధ్యంలో గ్రామపంచాయితీ ఉద్యోగులు, కార్మికులు, కార్మిక, ప్రజా సంఘాలు పాదయాత్రలో పాల్గొని సమస్యల పరిష్కారానికై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సమాయాత్తం అవుతున్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఆక్రమిస్తాం

*మునగాల, ఫిబ్రవరి 07 (ప్రభాతవార్త)*

పేదల ప్రజలు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నా ప్రభుత్వం పంపిణీ చేయడం లేదని, ఇట్టి ఇళ్లను అర్హత కలిగిన పేదలు ఆక్రమించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని కోదండరామపురంలో వ్యకాస ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తక్షణమే గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని లేని పక్షంలో రెండు, మూడు రోజుల్లో పేదలే ఆక్రమిస్తారని హెచ్చరించారు. లబ్దిదారుల ఎంపికలో అధికారుల నిర్లక్ష్యంతోనే ఇంకా పంపిణీ ఆలస్యం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలన్నారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు వెంటనే ప్రారంభించి కూలీల వలసలు నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, ఆరె రామకృష్ణారెడ్డి, సురేష్, కూలీలు గుండెపంగు ఉమ, నవీన్, రత్నప్రసాద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)*



పట్టణంలోని ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ మోహన్‌రావు సందర్శించారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో రెండు పడక గదుల ఇళ్ళ, ఎన్నికల ఓటర్ జాబితా, ధరణి పెండింగ్ సమస్యలు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులు తదితర అంశాలపై కోదాడ, మునగాల, నడిగూడెం, అనంతగిరి, చిలుకూరు మండలాల రెవిన్యూ అధికారులతో ఆర్డీవో కిషోర్‌కుమార్ సమక్షంలో సమీక్షించారు. వీటిలో ఏ ఫైల్ కూడా పెండింగ్‌లో ఉంచవద్దని వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రతి సమాచారం అప్‌డేట్ చేసి ఉన్నతాధికారులకు పంపించాలన్నారు. అన్ని మండలాల్లో అన్ని రకాల నివేదికలు సిద్ధంగా ఉంచాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు ఇతర శాఖల అధికారులతో సమన్వయంగా పనిచేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశించిన ప్రకారం వారంలో షెడ్యూల్స్ ప్రకారం నిర్వహించాల్సిన కార్యక్రమాలు పూర్తి చేయాలన్నారు. ప్రజావాణికి అధికారులు అందరూ సమాచారంతో హాజరు కావాలన్నారు. అధికారుల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో కిషోర్‌కుమార్, డివిజన్‌లోని తహసీల్దార్లు శ్రీనివాస్‌శర్మ, సంతోష్‌కిరణ్, నాగేశ్వరరావు, డిఏవో దేవకరుణ, జూనియర్ అసిస్టెంట్ గంటెపంగు విక్రమ్, సట్టు రాధిక, భవాని తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి

*నడిగూడెం, ఫిబ్రవరి 07 (ప్రభాతవార్త)*

మండలంలోని వల్లాపురం గ్రామంలో మంగళవారం సిపిఎం సభ్యత్వ నమోదును ఆ పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి సభ్యత్వాలను అందజేశారు. పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరు సాగించాలన్నారు. సభ్యత్వ నమోదును అన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాన్‌బాబు, మదార్‌సాహెబ్, సయ్యద్ హుస్సేన్, అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహమ్మాయిదేవి రధోత్సవం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని మహమ్మాయిదేవి పరమేశ్వరుల కళ్యాణ రధోత్స వాలలో భాగంగా మంగళవారం అంగరంగ వైభవంగా స్వామివారి రధోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రధంగా హోమం నిర్వహించి అనంతరం ఉత్స వ మూర్తి విగ్రహాలను ప్రతిష్ఠింపజేసే మేళతాళ మృదంగం వాయిద్యాల మధ్య నగర పురవీధుల గుండా రధోత్స వ ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు స్వామివారికి మంగళ నీరాజనం హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమలో ఆలయ ట్రస్టన చైర్మన్ చేపూరి రామ్మోహన్‌చారి, కోశాధికారి నందిగామ కృష్ణయ్యాచారి, చేపూరి వీరాచారి, గుంటోజు యాదగిరిచారి, ఉత్స వ కమిటీ అధ్యక్షుడు నందిగామ కృష్ణమాచారి, ఉపాధ్యక్షులుగా నందిగామ రాఘవేంద్రచారి, కార్యదర్శి



ఎర్రోజు స్వామి, దేవరకొండ ఆనంద్‌చారి, నందిగామ రవి, బ్రహ్మోత్స వాల నిర్వహణ అర్చకులు చౌదర్ మెట్ మల్లయ్య చార్యులు, ఆలయ అర్చకులు మహంకాళి శ్రీనివాసుశర్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి బలం .. -బిజేపీ

ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :

గ్రామస్థాయి నుండి కార్యకర్తలు బలంగా ఉంటేనే పార్టీ అభివృద్ధి చెందుతుందని బిజేపీ ఆలేరు ఇంచార్జ్ కొణాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బిజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి అధ్యక్షతన మండల బిజేపీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ఈ నెల 10 నుండి 25వ తేదీ వరకు ప్రజాఘోష బిజేపీ భరోసా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు బొట్టు అబ్బయ్య, నాయకులు జీ.కాశీనాథ్, బొగ్గుల



ఇంద్రారెడ్డి, డి.కుమారస్వామి, ఎం.నరేష్, ఎన్.భిక్షపతి, ఎన్.సత్తిరెడ్డి, సూలిపురం నర్సింహారెడ్డి, బి.ఉప్పలయ్య, గ్రామశాఖల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ భవనాన్ని గ్రామం మధ్యలోనే నిర్మించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనాన్ని గ్రామం మధ్యలోనే నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌కు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో గ్రామపంచాయతీ భవనము గ్రామం మధ్యలోనే ఉన్నదని, ఇప్పుడు కొత్తగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనం గ్రామానికి బయట ఉన్నందువలన ప్రజలందరికీ ఇబ్బంది కలుగుతుందని, సౌకర్యం కోసం గ్రామపంచాయతీ భవనాన్ని ఊరి మధ్యలో నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో దొమ్మాట బాబు, ఆకుల శ్రీను, గోనె సంజీవ, పలుగుల శ్రీకాంత్, పలుగుల జనార్ధన్, నరేష్, చాకలి



రాజయ్య, యాదగిరి, మహేష్, నరేష్, పలుగుల రాజు, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లిని సందర్శించిన ఎన్ఆర్డి విద్యార్థుల బృంధం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మంగళవారం ఎన్ఆర్డిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సును చదువుతున్న వివిధ రాష్ట్రాల, దేశాలకు చెందిన 51 మంది విద్యార్థుల బృందం చేనేత పరిశ్రమపై అధ్యాయం చేయడానికి పోచంపల్లిని సందర్శించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుల గృహాలకు వెళ్లి చేనేత సొసైటీలోకి నీ సందర్శించి కార్మికులకు సొసైటీ అందిస్తున్న ఉపాధి మార్గాల, అందిస్తున్న పథకాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేత కళాకారులు రూపొందించిన వస్త్రాలను పరిశీలించి కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అసిస్టెంట్ మాధవులు మాట్లాడుతూ.. ఎన్ఐఆర్డీలో రూరల్ మార్కెటింగ్ అనే కోర్సులో శిక్షణ పొందుతూ ప్రాంతాలలోని ఉపాధి మార్గాలు, ఉత్పత్తిల ఎగుమతి సంబంధించిన అంశాలపై అధ్యయనం చేయడానికి పోచంపల్లి వచ్చారని ఆయన తెలిపారు. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, తమిళనాడు, కేరళ, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు జాంబియా, సుడాన్, నబీబియా దేశాలకు చెందిన విద్యార్థులు ఉన్నారని ఆయన తెలిపారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం చొక్ల తండా గ్రామ పంచాయతీలో ఎస్‌డిఎఫ్ నిధుల నుండి రూ.25లక్షల సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కునాయక్‌లు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరితా రామోజీ, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, రైతు సమన్వయ అధ్యక్షులు కొమ్మిరిశెట్టి నరసింహులు, ఎంపీడీవో మానే ఉమాదేవి, దత్తాయపల్లి ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ఏఈ తులసికృష్ణ, మాజీ ఎంపీటీసీ భాస్కర్ నాయక్, ఉపసర్పంచ్ సునీత, గ్రామ శాఖ అధ్యక్షులు కిషన్ నాయక్, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి అజ్మీర సురేష్, యూత్ అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ నరేందర్, శ్రీనునాయక్, భూక్య మధు, భూక్య పీక్ల, లాలోజీ రాములు, లాలు, కృష్ణ, పాండు, గణేష్ కోటి, రాంజీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికుడికి ఆర్థిక సహాయం

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఇటీవల తాటి పై నుండి పడి తీవ్రగాయాలైన బత్తిని శ్రీనివాస్‌గౌడ్‌కు పాడి కార్పొరేషన్ చైర్మన్ బూర వెంకటేషం పండించిన రూ.15వేల చెక్కును మండల స్పెషల్ ఆఫీసర్ యాదయ్య, తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం నాయకులు మొలకపూరి శ్రీకాంత్, బత్తిని శ్రీనివాస్ కుటుంబానికి మంగళవారం చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు బుర్ర యాదయ్యాగౌడ్, రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ డా.జీ.లక్ష్మినరసింహారెడ్డి, కారుపోతుల వెంకన్నగౌడ్, మెరుగు యాదగిరిగౌడ్, బుర్ర లచ్చయ్యాగౌడ్, బైరు నర్సయ్యాగౌడ్, బీసీ యాదగిరిగౌడ్, పూల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన అండగా నిలిచిన రామాభాయ్

మోత్కూరు, ప్రభాతవార్త :



భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డా.బి.ఆర్.అంబేద్కర్ సతీమణి రామాభాయ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కోరారు. మంగళవారం రామాభాయ్ 125వ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శ్రీనివాస్‌యాదవ్, స్థానిక నాయకులు బోడా భాస్కర్, వెంట నర్సింహా, వి.నరేష్, జనార్ధన్, సైదులు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం వెన్నంటి ఉంటున్న ప్రజలు

మోత్కూరు, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉంటున్నారని, మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మోత్కూరు మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ .. మాటల ప్రభుత్వం కాకుండా బంగారు తెలంగాణ దిశగా కేసిఆర్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర బడ్జెట్‌పై విపక్షాలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడం తగదని ఆయన అన్నారు. ప్రభుత్వంపై ఎన్ని అభండాలు వేసిన ప్రజలు నమ్మరని, హరీష్ ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, రైతు సంక్షేమానికి పెద్ద పీట వేశారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొన్నెబోయిన రమేష్, సోలిపురం లక్ష్మీనరసింహారెడ్డి, మెంట నాగేష్, దేవరపల్లి నర్సిరెడ్డి, లగ్గాని యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీపై సమీక్షా సమావేశం

ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :



మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంపై ఫీల్డ్ అసిస్టెంట్‌లకు, టెక్నికల్ అసిస్టెంట్‌లకు సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యాదగిరి మా ట్లాడుతూ .. అన్ని గ్రామాలను కూలీలకు ఎక్కువమొత్తంలో పనులు కల్పించాలని ఆదేశించారు. ప్రతి ఉపాధి కూలీ ఆధార్‌ను బ్యాంకు అకౌంట్‌కు లింక్ చేసేలా కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఏపీవో బి.రమేష్, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, తదితరులు ఉన్నారు.

## ఆయిల్‌తోటల సందర్శనకు బయలుదేరిన పాలడుగు రైతులు

మోత్కూరు, ప్రభాతవార్త :



పశ్చిమగోదావరి జిల్లా పెద్దవేగి మండల కేంద్రంలో గల ఆయిల్‌ఫాం సందర్శనకు పాలడుగు గ్రామరైతులు మంగళవారం బయలుదేరారు. భారత ఫాం ఆయిల్ పరిశోధకులు డా.ప్రసాద్, రాంచంద్రారావు, పంటల సాగుపద్దతిపై వివరంగా తెలుయజేస్తూ మొక్కల ఎదుగుదలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు యాజమాన్య పద్దతులపై క్షుణ్ణంగా వివరిస్తున్నారని రైతులు తెలిపారు. రైతు సందర్శన యాత్రకు పాలడుగు రైతులతో పాటు దుక్కెళి, సర్నాపురం, దత్తప్పగూడెం, పొడిచేడు సంఘ సభ్యులతో పాటు రైతు సంఘం అధ్యక్షులు వల్లపు సైదులు, రైతు కో.ఆర్డినేటర్ సింగిరెడ్డి, నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ ఎడ్ల భగవంతు, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, ఉప్పలయ్య, గారగాని వెంకన్న, ఎలుగు సోమయ్య, పబ్బు హనుమయ్య, సీఈవో నర్సింహాచారి, తదితరులు పాల్గొన్నట్లు వారు తెలిపారు.

## బడ్జెట్‌లో బీసీలకు నిధుల కోత

ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు రూ.6,229 కోట్లు కేటాయించి బీసీలను అవమాన పరిచారని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. మంగళవారం ఆత్మకూరులో విలేకర్లతో మాట్లాడుతూ .. రాష్ట్రంలో 52 శాతం బీసీలు ఉన్నప్పటికి నామమాత్రంగా నిదులు కేటాయించి ప్రభుత్వం బీసీలను విస్మరిస్తుందని అన్నారు. ప్రభుత్వం బడ్జెట్‌లో బీసీల జనాభా అనుకూలంగా రూ.20వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్, అంబాజి యాదయ్య, బత్తిని నగేష్, ఆలేటి వెంకటేష్, జంగా రవి, నరేష్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గ రామన్న దేవాలయం గర్భ గుడిలో నాగు పాము

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని పద్మనగర్‌లో గల శ్రీ బుగ్గ రామన్న స్వామి దేవాలయంలోని గర్భగుడిలో మంగళవారం నాగుపాము ప్రత్యక్షం అయింది. ఉదయం ఆలయాన్ని శుభ్రపరుద్దామని వెళ్లిన వలందాస్ చక్రపానికి గర్భగుడిలో నాగుపాము పడగ విప్పి ఉండడంతో ఒక్కసారిగా బయటికి ఆలయ చైర్మన్ వలంద సత్యనారాయణకు సమాచారం అందించడంతో అక్కడకి వెళ్లడంతో గర్భగుడిలో నాగుపాము పడగ విప్పి ఉండంతో ఏమి చేసిన పాము బయటికి పోకపోవడంతో ఈ విషయం స్థానికులకు తెలియడంతో పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని ఇదంతా శివమయం అని ప్రత్యేక పూజలు చేయడం ప్రారంభించారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిహెచ్సి డాక్టర్ సుధీర్‌రెడ్డి మంగళవారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటి సమస్యలతో అనగా కంటిచూపు లేకుంటే, కంటిలో పుండ్లు, పొరలు, రే చీకటి ఉంటే, కంటి నుండి ఊసు లేదా, నీరు కారుతే, పోరాలొచ్చిన వారికి ఆపరేషన్‌లు, దగ్గరిచూపు, దూరంచూపు లాపించిన వారికీ అద్దాలు(కండ్లజోళ్లు) ఉచితంగా ప్రభుత్వం నుండి ఇస్తారని, కంటికి సంబంధించిన అవసరలాన్ని ఉచితంగా అందిస్తారని తెలిపారు.

## మోసపూరితంగా బడ్జెట్

తుర్కపల్లి ప్రభాతవార్త:

హరీష్‌రావు ప్రవేశ పెట్టిన బడ్జెట్ మోసపూరితంగా ఉందని భాజపా జిల్లా అధికార ప్రతినిధి దొంకెన రాజు గౌడ్ అన్నారు. సోమవారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళను కేవలం రూ.200 కోట్లు కేటాయించిందని, కేటాయింపులు చూస్తే మూసీని బిఆర్ఎస్ ప్రభుత్వం మరిచిపోయినట్టుగానే ఉందన్నారు. యాదాద్రి జిల్లాకు కాలుష్యమే దిక్కుగా మారి రోడాలకు నిలయంగా మారిన మూసి ప్రక్షాళనను మరచిపోయిందన్నారు. ఇండ్లు లేని వారి డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తానని చెప్పిన ప్రభుత్వం తక్కువగా కేటాయింపులు చేసిందన్నారు. రూ.లక్ష రుణమాఫీ ఒకే సారి చేస్తానని చెప్పిన కేసీఆర్, ఈసారి కడా పూర్తిగా నిధులు కేటాయించలేదని చెప్పారు. వైద్యం కోసం పేదలు తమ సంపాదనలో 50 వాతం ఖర్చు చేస్తుంటే, కేవలం 4 శాతంర, విద్యకు 7 శాతం మాత్రమే నిధులను కేటాయించిందన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో నయాబ్ తహసిల్దార్, సీనియర్ అసిస్టెంట్ లేక రైతుల ఇబ్బంది

వలిగొండ ప్రభాతవార్త:



వలిగొండ మండల తహసిల్దార్ కార్యాలయంలో నయాబ్ తహసిల్దార్, సీనియర్ అసిస్టెంట్‌లు సెలవులపై వెల్లగంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. నయాబ్ తహసిల్దార్ నవంబర్ నుండి ఎప్రిల్ వరకు లాంగ్ లీవ్ ఎట్టడం, సీనియర్ అసిస్టెంట్ అనారోగ్య కారణంగా సెలవు పెట్టడంతో ఇద్దరు అధికారులు లేకపోవడం వలన రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు.

## మృతురాలి కుటుంబానికి చేయూత

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన దొడ్డి శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఏజెఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎలిమినేటి జంగారెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో వనగంటి జాంగీర్, నరేష్, రెపాక శ్రీనివాస్, శ్యామల రమేష్, దుబ్బ లింగస్వామి, వట్టిపల్లి దనంజయ, ఒంగురాల మహేష్, దొడ్డి నాగరాజు, పొలిమెర చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కుంభ హాత్ సే హాత్ జోడో యాత్ర

వలిగొండ ప్రభాతవార్త:



ఏఐసిసి పిలుపు మేరకు సోమవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పట్టణంలోని మల్లెపల్లిలో ఇంటింటికి యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కాయమని, అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను ముఖ్యపెట్ట మోసం చేస్తున్నాడని, రాష్ట్రంలో ఉన్న సమస్యలను తీర్చకుండా దేశాన్ని బాగు చేస్తానందం హాస్య పదంగా ఉందని అన్నారు. ఆయన పద్దతి కూటిల రాయి తీయ నోదు ఎట్టె రాయి తీస్తనన్నటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూది రమేష్‌రాజు, జెడ్పిటీసీ వాకిటి పద్మ, వైస్ ఎంపీపీ బాతరాజు, యూ.బాలనర్సింహ, మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కృష్ణయ్య, ఎంపీటీసీలు పర్రెల్ల భాగ్యమరాజు, యశోధ, సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, బత్తిని సహదేవ్, లింగయ్య, రవి, రేగు శ్రీను, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు క్వార్టర్లు నివాసితులకే కేటాయించాలి

మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



ఎన్ఎస్‌పి క్యాంపు క్వార్టర్లను జిఓ నెం:58 కింద నివాసితులకే కేటాయించాలని క్వార్టర్ల సాధన సభ్యులు,వార్డు కౌన్సిలర్ అమృతం దుర్గాసత్యం అన్నారు.ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు కాలనీ సాధన సభ్యులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా క్వార్టర్లలో నివసిస్తూ శిథిలావస్థలో ఉన్న వాటిని మరమ్మతులు చేయించుకున్నారన్నారు. తక్కువ వేతనాలకు పనిచేసిన రోజుల్లో సైతం హెచ్‌ఆర్‌సి చెల్లించిన తమకే శాశ్వతంగా క్వార్టర్లు కేటాయించాల విన్నవించారన్నారు. జీఓ 58,59 కింద నివాస సముదాయులు అందరికి అందజేలా ఎమ్మెల్యే చొరవ చూపాలన్నారు. అనంతరం తమ కాలనీవాసులు ఎమ్మెల్యే పేరు పెడుతూ తీర్మానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సాధన కమిటి వార్డు కౌన్సిలర్ అమృతం దుర్గాసత్యం, కుతుబోద్దీన్, మందడి లక్ష్మమ్మ, గౌసియా, సాలేహా, మురళి, విజయ్, భాస్కర్, రాజారత్నం, గంగాధర్, భాషా, ధనుంజయరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలి: సిడిపిఓ మమత

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

దుర్గాబాయి మహిళా శిశు వికాస్ కేంద్రం నల్లగొండ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత తెలిపారు. మంగళవారం స్థానికంగా అమె మాట్లాడుతూ 14 నుండి 18 ఏళ్ల వయసు కలిగిన కిశోర్ బాలికలకు టైలరింగ్, బ్యూటిషియన్ కోర్సులలో ఉచిత శిక్షణలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు గాను మండల పరిధిలో ఒక్కొక్క కోర్సులో 25మందికి ప్రవేశం కల్పించనున్నామని, ఆసక్తి కలిగిన వారు కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటా.. జిల్లా ఎస్పి అపూర్వరావు

మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో సిబ్బంది మంచిగా ప్రవర్తించాలని,వారి సమస్యలను విని పరిష్కరానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి అపూర్వరావు అన్నారు. మంగళవారం సాయంత్రం మిర్యాలగూడ ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు అమె అకస్మికంగా సందర్శించి రికార్డులను, పోలీస్ సిబ్బంది పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అమె మాటాల్లడుతూ పోలీస్‌స్టేషన్‌లో సమస్య పరిష్కరం కాకపోతే డిఎస్‌పిని, లేకపోతే తనకు సంప్రదించవచ్చనని, ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తామని, అదే విధంగా ప్రతిరోజు రెండుగంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. పిటిషన్‌దారులు ధైర్యంగా తమను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్‌రేటు తగ్గించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ముఖ్యంగా పట్టణ కేంద్రాల్లో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, కేసులను త్వరితగతిన చేధించి సంబంధించిన నగలు, వస్తువులను రికవరీ చేయాలని అదేశించారు. పిటిషన్‌దారుల సూచన మేరకు కేసులను నమోదు చేసి సమగ్రగా విచారణ జరిపి దోషులకు శిక్షలు




పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని, వారి ప్రవర్తన బట్టి రౌడీషీటర్లను తొలగిస్తామన్నారు. మిర్యాలగూడ ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ, ఎస్‌ఐలు అందుబాటులో ఉన్నారని, వారి పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి, సిఐలు రాఘవేంద్ర, నిగిడాల సురేష్, ముత్తినేని సత్యనారాయణ, ఎస్‌ఐ సుధీర్‌కుమార్, ట్రాఫిక్ ఎస్‌ఐ కోటేష్, పోలీస్‌సిబ్బంది ఉన్నారు.

# రైస్‌మిల్లులో రేకుల షెడ్డు కూలీ ఒకరు మృతి, ఇద్దరికి తీవ్రగాయాలు

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం యాదాగ్రపల్లి గ్రామంలోని వసుందర రైస్‌మిల్లులో మంగళవారం రేకుల షెడ్డు కూలీ పడింది. ఈ సంఘటనలో జారఖండ్ రాష్ట్రానికి చెందిన సోహైల్(22)మృతి చెందగా మరో ఇద్దరు కార్మికులు తీవ్రగా గాయపడ్డారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ..జారఖండ్ రాష్ట్రం నుండి ఉపాధి కోసం 8మంది ముఠాగా మిర్యాలగూడకు వచ్చారు. వీరిలో నలుగురు పది రోజులుగా వసుంధర రైస్‌మిల్లులో షెడ్డు నిర్మాణం పనులు చేస్తున్నారు. కాగా మంగళవారం మిల్లు గోదాం షెట్టర్‌కి అనుసంధానంగా ఏర్పాటు చేసిన ఇనుప పైప్‌లపై నిలబడి రేకులు బిగిస్తున్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా ఐరన్ ఫ్రేమ్ కిందపడింది., బిలాల్, సైబాజ్‌ల తలలకు తీవ్ర గాయాలు కాగా పట్టణంలోనా బాలాజీ అసుపత్రికి తరలించారు. బిలాల్‌కు ఐసియూలో చికిత్స అందిస్తున్నారు. మరో కార్మికుడు సైబాజ్ కాలికి తీవ్ర గాయాలు కాగా జివి అసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# దళితుల హక్కుల సాధనే లక్ష్యంగా పోరాటం చేస్తాం

## -మాల మహానాడు జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాస్

మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



దళితుల హక్కుల సాధనే లక్ష్యంగా పోరాటం చేస్తానని మాలమహానాడు జిల్లా ప్రధానకార్యదర్శిగా నియామకమైన మిర్యాలగూడ పట్టణానికి చెందిన పురిమిట్ల శ్రీనివాస్ అన్నారు. హైద్రాబాద్‌లో నియామకపత్రం అందుకున్న అనంతరం మంగళవారం స్థానికంగా అయన మాటాల్లడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇస్తామన్న మూడెకరాల భూమి సహా ఇతర హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. దళితులకు తగిన నిధులు కేటాయించాలన్నారు. పేద వర్గాలకు ఎటువంటి సమస్య ఎదురైన తమవంతు అండగా ఉంటామన్నారు. నియామకానికి సహకరించిన మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్య, రాష్ట్ర అధ్యక్షులు తల్లమళ్ల హుసేన్, జిల్లా అధ్యక్షులు సామరాజు, జిల్లా యువజన అళధ్యక్షులు నగేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన వెలిమినేటి శంకర్‌రెడ్డి ఇటీవల మృతి చెందారు. మంగళవారం విషయం తెలుసుకున్న గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో సమకూర్చిన రూ. 10 వేల నగదును అమిత్‌రెడ్డి భాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, మర్రి అబ్బయ్య, ఉయ్యాల నాగరాజుగౌడ్, మర్రి రమేష్, ఉయ్యాల నరేష్, రూపని ఎల్లయ్య, నడింపల్లి గోపాల్, భిక్షం తదితరులు పాల్గొన్నారు

# మిషన్ భగీరథ పైపులీక్..భారీగా ఎగిసిపడుతున్న కృష్ణాజలాలు

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మిషన్‌భగీరథ పైపులైన్‌కు లీక్ ఏర్పడి భారీగా నీళ్లు ఎగిసి పడుతున్నాయి. వివరాలు పరిశీలిస్తే మిర్యాలగూడ మండలం అవంతీపురం మిషన్ భగీరథ పథకం నీటి శుద్ధి కేంద్రం నుంచి శుద్ధ జలాలు పట్టణంలోని నీటి ట్యాంక్‌లకు భారీ పైపుల ద్వారా మళ్లీస్తున్నారు. కాగా మిర్యాలగూడ మండలం బాధలాపురం గ్రామ పరిధిలో కోదాడ-జడ్చర్ల రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా కల్వర్టు నిర్మిస్తున్నారు. ఇందుకోసం రోడ్డు వెంట మట్టి తవ్వగా నీటి ఉద్రుతికి పైప్‌లైన్ పగిలి భారీ ఎత్తున కృష్ణాజలాలు ఎగిసిపడుతున్నాయి. జలపాతం తలపించే దృశ్యాన్ని పలువురు సెల్‌ఫోన్లలో చిత్రీకరించగా వైరల్ అయ్యాయి.

# భాదిత కుటుంబాలను పరామర్శించిన మండలి చైర్మన్ గుత్తా

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన వెలిమినేటి శంకర్‌రెడ్డి, సుంకరి రాము, తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కంపె మల్లయ్య ఇటీవల మృతి చెందారు. మంగళవారం రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి గ్రామంలోని మృతులట చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అలాగే మండలంలోని తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన చెందిన గుత్తా బాల్యమిత్రులు గంజి దామోదర్ అనారోగ్యంతో భాదపడుతున్నాడని తెలుసుకుని ఆయన దామోదర్ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్స చేయించుకోని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసి పామనుగుళ్ల అచ్చాలు, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, మర్రి అబ్బయ్య, మాజీ సర్పంచ్ సుంకరి యాదగిరి, జనగాం నర్సింహగౌడ్, కల్లూరి మల్లారెడ్డి, ఉయ్యాల నాగరాజుగౌడ్, మర్రి రమేష్, ఉయ్యాల నరేష్, రూపని ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# షిర్డికి 23 మంది భక్తులతో పాదయాత్ర

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం పేరకలపాడు గ్రామంలోని చిన్న షిర్డి సాయిబాబా ఆలయం నుండి నుండి 23 మంది భక్తులతో మహారాష్ట్రలోని షిర్డి సాయిబాబా దర్శనానికి బయలుదేరిన బృందం సోమవారం రాత్రి మండలంలోని వట్టిమర్తి గ్రామ శివారులోని సాయిబాబా ఆలయానికి చేరుకుంది. రాత్రి అక్కడే నిద్రకు ఉపక్రమించారు. మంగళవారం ఉదయం యాత్రను చిట్యాల మీదుగా కొనసాగించారు. ఈ సందర్భంగా పాదయాత్ర నిర్వాహకులు శానంపూడి శ్రీహరి మాట్లాడుతూ ఈ నెల 2వ తేదీన 23 మంది భక్తులతో పల్లకిలో సాయిబాబా విగ్రహాన్ని మోసుకుంటూ ప్రారంభమైన పాదయాత్ర మార్చి 1 లేదా 2వ తేదీన షిర్డి చేరుతుందని పేర్కొన్నారు. మొత్తం 900 కిలోమీటర్లపైన పాదయాత్ర సాగుతుందని తెలిపారు. ఈ యాత్రలో ఉన్నం బాబు, పోసాని చలపతి, లంక కృష్ణ, చల్ల శ్రీనివాస్, పోసాని మోహన్‌రావు, పాలంకి నాగబాబు తదితరులు పాల్గొన్నారు. షిర్డి సాయిబాబా దర్శనానికి పాదయాత్రగా బయలుదేరిన బృందం వెంట నందిగామ నుండి శునకం కూడా బయలుదేరి వారి వెంబడే పాదయాత్రలో భాగస్వామ్యమైంది.

# కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీ త్వరగా పూర్తి చేయాలి



నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీ త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు పౌరసరఫరాల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. వచ్చే పంట సీజన్‌కు నిల్వ సామర్థ్యం ఏర్పాటు చేసేలా వానాకాలం సిఎంఆర్‌ను వేగవంతం చేయాలని సూచించారు. యాసంగి సీజన్‌లో మిగిలిన 25 శాతం సిఎంఆర్ వెంటనే పూర్తి చేయాలని మిల్లర్‌లను ఆదేశించారు. పౌరసరఫరాల డిటిలు సిఎంఆర్ పెండింగ్ మిల్లులను ప్రతి రోజు సందర్శించాలని ఆదేశించారు. పోర్టిఫైడ్ కర్నల్ డిమాండ్‌కు

# కేజేఆర్ ఫౌండేషన్ పేద విద్యార్థులకు అండగా ఉంటుంది

## - కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి

*హాలియా, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:*

కేజేఆర్ ఫౌండేషన్ పేద విద్యార్థిని, విద్యార్థులకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, వోబీసీ పట్టణ అధ్యక్షుడు కుకడాల అంజనేయులు అన్నారు. మంగళవారం హాలియా పట్టణంలో వీరసేన (కేజేఆర్) కుందూరు జానారెడ్డి ఫౌండేషన్ అధ్వర్యంలో కస్తూరిబా పాఠశాలలో పదో తరగతి 49 మంది, ఇంటర్మీడియెట్ 84 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు ఉన్నత విద్యాభ్యాసాన్ని అభ్యసించడానికి పేదరికం అనేది అడ్డు రాకుండా మా ఫౌండేషన్ సేవలు ఎల్లప్పుడూ మాకు అండగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడ్డం రమణయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మజ్జిగపు



అశోక్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, జంపాల అనంద్‌కుమార్, కస్తూర్బా స్పెషల్ అఫీసర్ హైమావతితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీఅర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు సామాన్యులకు వరం

## ఎమ్మెల్యే నోముల భగత్

*హాలియా, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:*

బీఅర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు సామాన్యులకు వరమని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం హాలియాలో పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తలపెట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్రపై ఎమ్మెల్యే విమర్శలు చేశారు. నాగార్జునసాగర్ అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై చర్చించడానికి జానారెడ్డికి సవాల్ విసిరారు. బహిరంగ చర్చకు నేను రావడానికి సిద్ధంగా ఉన్నానని, జానారెడ్డి కూడా రావడానికి సిద్ధమేనా అని అన్నారు. కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, పెద్దవూర జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, హాలియా మున్సిపాల్ చైర్మన్ పార్వతమ్మ శంకరయ్య, మార్కెట్ చైర్మన్ జివ్వాజీ వెంకటేశ్వర్లు, బీఅర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్, హాలియా మార్కెట్ వైస్ చైర్మన్ రామలింగయ్య, పెద్దవూర పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, జటావత్ రవినాయక్, కౌన్సిలర్లు ప్రసాద్‌నాయక్, వెంకటయ్య,



రామలింగయ్య, డైరెక్టర్లు సురబి రాంబాబు, రమావత్ రాజేష్, వాసుదేవుల సత్యనారాయణరెడ్డి, హాలియా పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, కో అప్షన్ నెంబర్ చాపల సైదులు, నాయకులు జాల పాపయ్య, బందిలి సైదులు, శ్రీకర్,యూత్ పట్టణ అధ్యక్షుడు సైదాచారి, టీఅర్ఎస్‌వీ నాయకులు రావులపాటి యల్లయ్య, వూర అఖిల్, గార్లపాటి నరేష్ తదితరులు ఉన్నారు.

# వైభవంగా పవళింపు సేవా ఉత్సవం

*మేళ్ళచెరువు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*

మండలంలోని కందిబండ గ్రామంలో వేంచేసియున్న శ్రీభూనీల సమేత శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో మంగళవారం కళ్యాణ మహోత్సవ కార్య క్రమాలలో భాగంగా పవళింపుసేవ, డోలోత్సవ కార్యక్రమాలు, విశేష అర్చనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైటింగ్ ప్రభను ఎమ్మెల్యే శా నంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. కాం గ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైటింగ్ ప్రభను మాజీ ఎమ్మెల్యే న లమాద పదా ్మవతి ఉత్తమ్‌రెడ్డి ప్రారంభించారు. ఎద్దుల పందేలు, ఆటలపోటీలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ అబ్రహాం,ఎంపిపి కొట్టె పద్మసైదేశ ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, ఆలయ కమిటి అధ్యక్షులు పొనగండ్ల సీతారాంరెడ్డి, ధర్మకర్తలు పత్తిపాటి భద్రారెడ్డి, కందుల సుజాత రామస్వామి, చిలకేశ్వరపు శివ,



రాయినూతల సుధాకర్, ఆలయ అర్చకులు,వేదపండితులు తిరు నగరు శ్రీనివాసాచార్యులు, నర్సింహాచార్యులు, కేశవాచార్యులు, బొర్ర గోపాలాచార్యులు, జాతర కమిటి సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నిరాశపరిచిన బడ్జెట్

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*



రా ష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్‌రావు ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలను నిరాశపరిచిందని నేరేడుచర్ల పట్టణ బిజెపి అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం పట్టణ బిజెపి కార్యాలయంలో జరిగిన సమా వేశంలో మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య పరిష్కారానికి నిధులు కేటాయించలేదని, విద్యారంగానికి కేటాయించిన నిధులు మౌలిక సదుపాయాలకు సరిపోవన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగభృతి హామీ అమలు చేయలేదని ఆరోపి ంచారు. గిరిజన బంధుకు బడ్జెట్ కేటాయించలేదని అన్నారు. గత బడ్జెట్‌లో ప్రకటించిన హామీలు అమలు చేయలే దని విమర్శించారు. ఈ సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు ఉరిమళ్ల రామ్మూర్తి, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు తాళ్ల న రేందర్‌రెడ్డి, తాటికొండ పరమేశ్వర్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు కాంపెల్లి నారాయణరెడ్డి, తాళ్ల సైదులు, దేవిరెడ్డి నాగిరెడ్డి, కడియం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

*తిరుమలగిరి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ గండమళ్ల ధనమ్మ, అనంతం, బాషమళ్ల దేవయ్య, మల్లెపాక ఉప ్ఎలయ్య, వడ్లకొండ కృష్ణ, అవిలయ్య, సోమయ్యవారి తో సుమారు 250మంది మండలకేంద్రంలోని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నివాసంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమె ్మల్యే వారికి బిఆర్ఎస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత ్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై బిఆర్ఎస్‌పార్టీలో చేరుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు ఎస్.రఘునందన్‌రెడి ్డ,ఎంపిపి నె మరుగొమలు సే ్నహలత, గోపాల్‌రెడ్డి, మల్లయ్య, లింగన్న, సందీప్‌మెహతా, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు తదితరు లున్నారు.

# కార్మికుల సంక్షేమం కోసం బిఎంఎస్ పోరాటం

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*



కార్మికుల సంక్షేమం కోసం భారతీయ మజ్దూర్‌సంఘ్ పోరాటం చేస్తుందని బిఎంఎస్ జిల్లా కన్వీనర్ అనంతుల సతీష్ అన్నారు. ఆయన మంగళవారం నేరేడుచర్ల బిఎంఎస్ కన్వీనర్‌గా నియమితులైన పంగ వెంకన్నకు నియామకపత్రం అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల గౌరవ వేతనం కోసం, సమస్యల పరిష్కారం కోసం బిఎంఎస్ కృషి చేస్తుందన్నారు. కార్మికులు బిఎన్ఎస్ కార్మిక సంఘంలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మామి డి సైదేశ్వరరావు, బత్తుల సైదులు, కరుణాకర్, నన్నెపంగు శ్రీను, బొమ్మనబోయిన నాగరాజు, రాజేష్,వినోద్ తది తరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన ప్రోగ్రామ్ అధికారి



*తిరుమలగిరి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాల్టీపరిధిలోని పాత గ్రామంలోని గడీలలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రోగ్రామ్ జిల్లా అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్య క్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డా.మల్లెల వందన, సిహెచ్‌వో బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, సంధ్యారాణి,సృ ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీతిరుపతమ్మ గోపయ్య కళ్యాణ మహోత్సవం



*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*

మండలంలోనిసీతారాంపుర గ్రామంలో శ్రీలక్ష్మితిరుపతమ్మగోపయ్యస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా మంగళవారం గ్రామంలో పెద్ద ఎత్తున మహిళలు జలబిందెలు ఎత్తుకొని అంకమ్మ తల్లికి జలాభిషేకం చేశారు. ఈ కార్య క్రమంలో గ్రామపెద్దలు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణాల ఏర్పాటును వేగవంతం చేయాలి

## - జిల్లా పరిషత్ సీఈవో సురేష్

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారుల్లో నైపుణ్యం పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న క్రీడాప్రాంగణాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా పరిషత్ సీఈవో సురేష్ అధికారులను ఆదేశించారు. ఆయన మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో క్రీడా ప్రాంగణాల ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను పెంపొందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధిక మొత్తంలో క్రీడలకు నిధులు వెచ్చిస్తున్నందున స్థానిక అధికారులు సమిష్టిగా క్రీడాప్రాంగణాల ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. మండలంలో 17 గ్రామ పంచాయితీలకుగాను 4 పంచాయితీలలో క్రీడాప్రాంగణాలను ఏర్పాటు చేశారని, మిగిలిన గ్రామాలలో త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని దిర్శించర్ల గ్రామపంచాయితీ పరిధిలో క్రీడాప్రాంగణం ఏర్పాటు చేయనున్న స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాపోలు నర్సయ్య, తహసిల్దార్ వాసిక్ల సరిత, ఎంపిడివో పి.శంకరయ్య, ఎంపివో విజయకుమారి, ఉపాధిహామీ ఏపివో బి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యక్తి అదృశ్యం

మఠంపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



గల్లా నతానియేల్. వయసు 26 సంవత్సరాలు. సోమవారం సాయంత్రం ఆంధ్ర ప్రాంతమైన నర్సరావుపేట జిల్లా దాచేపల్లి మండలం సారంగపల్లి అగ్రహారం గ్రామం రాత్రి 10 గంటల సమయంలో మఠంపల్లి మండలకేంద్రంలోని పంజాబి దాబా వద్ద తప్పిపోయాడని, వారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు మఠంపల్లి పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని మఠంపల్లి పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

# రమాభాయి అంబేద్కర్ 126వ జయంతి

హుజూర్‌నగర్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

పట్టణంలో నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు నందా రవి ఆధ్వర్యంలో రమాభాయి అంబేద్కర్ 126వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె త్యాగం మరువరానిదని, ప్రతి మగవాడి విజయం వెనుకాల ఒక స్త్రీ ఉంటుందిఅన్న నానుడిని అక్షరాలా రుజువు చేసిన మాతృమూర్తి రమా భాయి అన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఎన్నో కష్టాలు ఎదుర్కొని కుటుంబాన్ని వదిలిపెట్టి ఈ వివక్షణ చేత ఏ పేద బిడ్డలు బలికావద్దని విశ్వసించారు. ఈ సంకల్పం దేశ సౌర్వత్వం రాబోయే రోజుల్లో పేద ప్రజలు మంచి విద్యావంతులుగా ఎదిగి వారియొక్క ఓటు హక్కుతో మంచి నాయకత్వ లక్షణాలతో సుపరిపాలన అందించేటువంటి నాయకులను ఎన్నుకొని ఉండేటందుకు గొప్ప భారత రాజ్యాంగాన్ని నిర్మించిన ఘనుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్‌పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ బొల్లగాని సుబ్బుగౌడ్, కొండమీది నర్సింహారావు, మండల కన్వీనర్ మెరుగు మట్టపల్లి తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పలాలు ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో అందుతున్నాయని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని కాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ పార్టీలకు చెందిన 50 మంది యువకులు దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై యువత, పలు పార్టీలకు చెందిన నేతలు పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంతు, వెంకటేశ్‌గౌడ్, మండల అధ్యక్షులు టీవీఎన్‌రెడ్డి, యాసాని రాజ వర్ధన్‌రెడ్డి, కాచారం గ్రామశాఖ అధ్యక్షులు ముదిగొండ సంజీవ, నోముల యాదయ్య, బొడ్డుపల్లి కృష్ణ, ముదిగొండ మున్నా, ముదిగొండ హరిదాస్, జక్కుల జంగయ్య, నోముల రామాంజనేయులు, సామల శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో పలువురి చేరిక

మఠంపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు ఆకర్షితులై నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన అనేక మంది బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రామచంద్రపురంతండాలో వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు హుజూర్‌నగర్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నుండి అనేక మంది బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని, పేదల అభ్యున్నతికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషిచేస్తుందని, రైతులకు నిరంతరం కరెంటు అందించిన ఘనత ముఖ్యమంత్రిదేనని, ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబి పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బిఆర్ఎస్ పార్టీ ఉందని ఆయన అన్నారు. పార్టీలో చేరిన వారిలో సేవ్యా, బాబు, మగత, బాలియ, శంకర్, రమేష్, హాతీరాం, కృష్ణ, రోజా, శాంజీ, మౌనిక, నర్సింహా, టీక్యా, మధు, కోట, శ్రీను తదితరులున్నారు.



### మంత్రి జగదీష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

# నూతన కలెక్టర్

సూర్యాపేట, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లా నూతన కలెక్టర్‌గా నియమితులైన ఎస్. వెంకట్రావ్ మంగళవారం సూర్యాపేటలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను మంత్రి అభినందించారు. సంక్షేమం, అభివృద్ధిపై దృష్టిసారిస్తూనే ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాముఖ్యతను ఇవ్వాలని నూతన కలెక్టర్‌కు మంత్రి సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.



# గిరిజన సంక్షేమ శాఖ ఏఓను సస్పెండ్ చేయాలని ఎమ్మెల్యేకు వినతి

దేవరకొండ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న గిరిజన సంక్షేమ శాఖ ఏఓ ఎండి జావద్‌ను సస్పెండ్ చేయాలని మంగళవారం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అవినీతికి పాల్పడుతున్న ఏఓపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యా వాలంటీర్ల నియామకంలో ఏఓ జావద్ డబ్బులు తీసుకొని ఇతరులను నియమిస్తున్నట్లు ఆరోపించారు. విదేశీ విద్యా నిధి మంజూరులో పర్సంటేజ్ వసూలు చేస్తున్న ఉద్యోగిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. మెస్ బిల్లులు పార్ట్‌టైం వర్కర్స్ జీతాలు చెల్లింపులకు ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్‌నాయక్, బుడిగ వెంకటేష్, సంతోష్, శ్రీను, జాను, రాహుల్, శ్రవణ్, పాల్గొన్నారు.



# మక్తల్ యువజన కాంగ్రెస్ ఇంచార్జిగా కొర్రరామ్‌సింగ్ నాయక్

*దేవరకొండ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:*

నారాయణపేట జిల్లా ముక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఇంచార్జిగా నల్గొండ జిల్లా దేవరకొండకు చెందిన కొర్ర రామ్‌సింగ్‌నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షులు శివసేనరెడ్డి నుంచి నియామక కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షులు శివసేన రెడ్డి నుంచి నియామక ఉత్తర్వులు అందుకున్నట్లు రామ్‌సింగ్‌నాయక్ మంగళవారం తెలిపారు. ఈ నెల 10వ తేదీ నుండి మక్తల్ నియోజకవర్గంలో యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమం ఇంచార్జ్‌గా కొనసాగుతున్నారు. ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకుడిగా రామ్‌సింగ్‌నాయక్ కాంగ్రెస్ పార్టీకి చేసిన ఎనలేని సేవను గుర్తించిన కాంగ్రెస్ హైకమాండ్ యూత్ కాంగ్రెస్ బలోపేతానికి మరో మారు మక్తల్ నియోజకవర్గం ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నేనావత్ బాలునాయక్ ప్రధాన అనుచరుడిగా రామ్‌సింగ్ నాయక్ ముందుకు సాగుతున్నారు. 2010లో ఎన్ఎస్‌యుఐ దేవరకొండ మండల ప్రచార కార్యదర్శిగా ఎన్నికైన రామ్‌సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కోఆర్డినేటర్‌గా, జాతీయ ప్రోహి బీషనరీ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2020లో జరిగిన యువజన కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. నాగార్జునసాగర్, మర్రిగూడ యువజన కాంగ్రెస్ ఇంచార్జిగా వ్యవహరించారు. ప్రస్తుతం యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, సత్తుపల్లి ఇంచార్జిగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం రామ్‌సింగ్ నాయక్ సతీమణి దేవరకొండ మండలం మైనంపల్లి ఎంపీటీసీగా పనిచేస్తున్నారు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గం నాయకులతో కలిసి జిల్లా వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు రామ్‌సింగ్ ఎనలేని కృషి చేస్తున్నారు. బలమైన పోరాటాలు నిర్వహిస్తున్న రామ్‌సింగ్ నాయక్ నియామకానికి సహకరించిన టీపీసీసీ రాష్ట్ర అద్యక్షులు రేవంత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షులు శివసేనరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జి నేనావత్ బాలునాయక్, రాష్ట్ర, జిల్లా, దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులకు, యువజన కాంగ్రెస్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ మక్తల నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతలతో కలిసి యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమంలో భాగంగా యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి తన చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అదికారంలోకి తీసుకురావడానికి పార్టీ ప్రతిష్టత కోసం నిర్విరామంగా రామ్‌సింగ్ నాయక్ పనిచేస్తామన్నారు.



## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ నర్సయ్య



**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలంలోని కాల్వపల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం గ్రామ సర్పంచ్ ఇంజ నర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అంధత్వ రహిత తెలంగాణ కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామంలో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గుంటి కనకయ్య, మండల వైద్యాధికారి డాక్టర్ సుప్రియ, గ్రామ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు శ్రీరాములు, శ్రీలత, స్వప్న, సోని, పాండు, సిద్దులు, కారొబార్ ప్రభాకర్, యువ నాయకులు ఇంజ నరేష్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్రవణ్‌కుమార్, ఆప్తో మెట్రిస్ట్ ప్రతిభారాణి, హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, ఏఎన్ఎంలు మంగమ్మ, ఊర్మిళ, ఆశా వర్కర్లు రేణుక, కరుణ, విజయ, విమల, భవాని, నజీమా చంద్రకళ, డాటా ఎంట్రీ ఆపరేటర్ మణికంఠ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు లేక రాజాపేట జాతీయ రహదారిపై రాస్తారోక చేసిన ఎస్ఎఫ్ఐ విద్యార్థులు



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:** ఇంగ్లీష్ ఉపాధ్యాయులు లేక ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజుపేట రహదారిపై ధర్నా చేస్తున్న విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు. ఈ సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి టిఎల్ రవి మాట్లాడుతూ.. మంగపేట మండలంలోని రాజుపేట ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు లేరని, అదేవిధంగా రమణక్కపేట ప్రభుత్వ పాఠశాలలో 90 మంది పైగా విద్యార్థులు ఉంటారు కానీ అందులో ఉపాధ్యాయులు ఒకరు, ఇద్దరు ప్రధాన ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. ఒక ఉపాధ్యాయులు 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు బోధన చేయడమైన పరిస్థితి ఉంది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గతంలో ఎన్నోసార్లు అధికారులకు తెలియజేశాం కానీ ఇప్పటివరకు విద్యార్థుల సమస్య పరిష్కారం కాలేదు మార్చిలో 10వ తరగతి పీరక్షలు ఉన్నాయి కానీ అధికారులు విద్యార్థులకు ఎటువంటి సమస్య పరిష్కారాన్ని చూపించలేదని వారు అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల సమస్య పరిష్కారించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దశలవారి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మేరాజ్ ఖాన్, కీర్తి వరుణ్, రాకేష్, సిద్ధూ, హేమంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు ఘన సన్మానం



**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలం రఘునాథపురం ఆర్యవైశ్య సంఘ పాలకవర్గం మంగళవారం రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సేవా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సంఘపటిష్టం పక్కా భవన నిర్మాణం ఇతర కార్యక్రమాల్లో విజయవంతం సాధించడంతో జిల్లాలోని ప్రత్యేక గుర్తింపు పొందిన గ్రామంగా రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం నిలవడంలో రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉప్పల రమేష్; ఉప్పల సిద్ధి లింగంలు ప్రత్యేకంగాక కృషి చేయడంతో వారిద్దరిని అభినందించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రఘునాథపురం సంఘం మరింత అభివృద్ధి కోసం సహకారం అందింఆచలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గందె శంకర్, ఉపాధ్యక్షులు బిజ్జాల రమేష్, ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి శ్రీధర్, కోశాధికారి బిజ్జాల వెంకట్ లింగం, సభ్యులు బిజ్జాల వీరేశం, బిజ్జాల నగేష్, ఇమ్మడి శ్రీనివాసులు, బిజ్జాల ఆంజనేయులు, బిజ్జాల రవీందర్, బిజ్జాల సురేందర్, ఉప్పల నర్సింలు, బిజ్జాల నర్సింలు, సముద్రాల నర్సింలు, కౌద నరేందర్, వెంకటేష్, శ్రీకర్, వరుణ్, బాల మణికంఠ, సాయి దీక్షిత్, సాయి వర్షిత్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయండి



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను విద్యార్థులంతా జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఈనెల 12వ తేదీన ఎస్ఎల్ఎన్ఎస్ జూనియర్ కళాశాలలో 10వ తరగతి విద్యార్థుల టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధ్యయనం పోరాటమని నినాదం ముందుకు తీసుకుపోతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత శక్తిని వెన్ను తట్టి వెలికి తీసే విధంగా ఎస్ఎఫ్ఐ ప్రోత్సహిస్తున్నదని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అనునిత్యం పోరాడుతూనే విద్యార్థులు చదువుల్లో సైతం ముందుండాలని ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు అగ్రభాగాన నిలబడాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థులను కోరుతుందని అన్నారు. విద్యార్థులంతా కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని వారు అన్నారు. ఇష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను నిజం చేస్తూ విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని వారన్నారు. చదువు ఒకటే కాకుండా జీవితంలో పోరాటాలు కూడా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్య అందరికీ అందే విధంగా పేద విద్యార్థులు చదువుకునే విధంగా పాలక ప్రభుత్వాలు మీద ఎస్ఎఫ్ఐ పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు. విద్యార్థులంతా పబ్లిక్ పరీక్షల్లో ఒత్తిడికి గురికాకుండా ఇష్టపడి చదివి వారి లక్ష్యాలను సాధించాలని వారు అన్నారు. మీ సమస్యల పరిష్కారంలో ఎస్ఎఫ్ఐ మీకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నీల లక్ష్మణ్, చింతకింది రాహుల్, బత్యం సందీప్, మహేష్, గణపురం భరత్, భోగ సూర్యనారాయణ, సోమేష్‌లు పాల్గొన్నారు.

## సాయం అందించిన జైశ్రీరామ్ ఫౌండేషన్



**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండల కేంద్రంలో మరణించిన ఊట్కూరి సురేష్ కుటుంబానికి మంగళవారం జైశ్రీరామ్ ఫౌండేషన్ తరపున రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎలమనపల్లి లక్ష్మన్, చిగుళ్ల బిరయ్య, ఎక్కలదేవి శ్రీహరి, కోయ ఉపేందర్, సాగేమ్ మధు, జడల శేఖర్, కొన్నె విజయ్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడిగా గుంటి కర్ణాకర్

**రాజాపేట ప్రభాతవార్త:** తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి మండల అధ్యక్షునిగా రాజాపేట మండలం చల్లూరుకు చెందిన గుంటి కరుణాకర్ యాదవ్‌ను నియమించారు. ఈ మేరక రాష్ట్ర అధ్యక్షుడు బాలు యాదవ్, జిల్లా అధ్యక్షుడు గుర్రం నరసింహుల చేతుల మీదుగా మంగళవారం నియామక పత్రం కరుణాకర్ యాదవ్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర జిల్ల బాధ్యులకు కరుణాకర్ యాదవ్ కృతజ్ఞతుల తెలిపారు. పదవికి పూర్తి న్యాయం చేస్తానని సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని కరుణాకర్ తెలిపారు.

# సిఎం కేసీఆర్, కేటిఆర్, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

సైదాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం కొత్త బస్టాండ్ ఆవరణలో ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎల్లపల్లి రవీందర్ ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్, కేటిఆర్, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ఎస్ పార్టీ అని దళితుల పట్ల సిఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన దళిత బంధు పేరు పైన 17,700 కోట్లు, ఎస్సి ప్రగతికి 36,750 కోట్లు, ఎస్టి ప్రగతికి పదిహేను వేల రెండు వందల 33 కోట్లు మొత్తం 69వేల ఆరు వందల 83 వేల కోట్లు ఎస్సి, ఎస్టి పైన ప్రవేశపెట్టిన కేసీఆర్‌కు ఎంతగానో రుణపడి ఉంటామని, దళిత బంధు యూనిట్‌కు 10 లక్షల రూపాయలను ఇస్తున్న కేసీఆర్ పది లక్షలతో పేదవాడు అయినా మధ్య తరగతి వాడు అయిన ఎస్సి, ఎస్టి వర్గాలకు చెందిన పేదవాళ్లు పది లక్షలతోను స్వయం ఉపాధి పొందుతూ ఒకరి కింద పని చేసేవారు ఇప్పుడు వారే స్వయంగా యజమానిగా అవుతున్నారని దళిత బంధు నుండి వచ్చే పది



లక్షల రూపాయలతో పేదవారు అయిన ఎస్సి, ఎస్టి వర్గాలకు చెందిన పేదవాళ్ల పది లక్షలతోను స్వయం ఉపాధి పొందుతూ ఒకరికింద పనిచేసేవారు ఇప్పుడు వారు స్వయంగా యజమానిగా అవుతున్నారని, దళిత బంధు నుండి వచ్చే పది లక్షల రూపాయలతో పేదవారు అయిన ఎస్సి ప్రజలు స్వయం ఉపాధి పొందుతున్నారని సిఎం కేసీఆర్ ఆర్థికంగా ఎదిగేందుకు సిఎం కేసీఆర్ ఎక్కడ లేని విధంగా ఏ రాష్ట్రంలో లేని ఏ దేశంలో లేని విధంగా పేద ప్రజల కోసం అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అణగారిన పేదలు అయిన ఎస్సి, ఎస్టి ప్రజలు సిఎం కేసీఆర్‌కు ఎంతగానో రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ మండల అధ్యక్షులు ఎల్కపల్లి రవీందర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోమారపు రాజయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చంద శ్రీనివాస్, సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి కాయిత రాములు, పెర్కపల్లి సర్పంచ్ బత్తుల కొమురయ్య, సర్పంచ్ అక్షయ శ్రీనివాస్, వెన్నంపల్లి సింగిల్ విండో చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ సైదాపూర్ గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షులు పూసల అశోక్, మాజీ ఎంపిటిసి మట్టెల రవీందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బత్తుల లక్ష్మీనారాయణ, దూల సురేష్, సుద్దాల నర్సింగ్, వేముల సురేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి భక్తుల చేయూత

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి భక్తులు తమ వంతు చేయూత నిస్తూ విరాళాలు అంది స్తున్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణానికి చెందిన రామడుగు మాధవ రావు (మహాలక్ష్మి ఐరన్ అండ్ హార్డ్‌వేర్) రూ. 51,116, ముదిగంటి ప్రకాష్ రెడ్డి రూ. 21,116, కాకతీయ విద్య సంస్థ వారు రూ. 20,116, తుమ్మేటి సమ్మిరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రూ. 10,116, గాండ్ల సంపత్ రూ. 10,116 విరాళం అందించారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు మాట్లాడుతూ... దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు వారందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఆలయ నిర్మాణానికి ప్రజలు, దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు బొజ్జం తిరుపతి రెడ్డి, పొల్సాని రాజేశ్వర్ రావు, కనవేన రాజమల్లు, పర్లపల్లి రమేష్, నాగరాజు, వీర్ల సాంబమూర్తి, పర్లపల్లి అశోక్, గుర్రపు సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కేసీఆర్ కప్ క్రికెట్ పోటీలు ప్రారంభం

### విజేతలకు రూ.50 వేల బహుమతి

ఎలిగేడు,ప్రభాతవార్త :



కేసీఆర్ కప్ క్రికెట్ పోటీలు జూలపల్లి మండలం కేంద్రంలో ప్రారంభమయ్యాయి. మంగళవారం జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో హై స్కూల్ మైదానంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కేసీఆర్ కప్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది ఈ మాదిరిగా క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఆరు మండలాల్లోని గ్రామస్థాయిలో,మండల స్థాయిలో,మున్సిపాలిటీ పరిధిలో వార్డు పరిధిలో పోటీ నిర్వహించి విజేతలకు నియోజకవర్గస్థాయిలో పోటీలు నిర్వహిస్తా మన్నారు. విజేతకు 50 వేల రూపాయల నగదు బహుమతి రన్నర్‌కు 25 వేల రూపాయల నగదు బహుమతి అందిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని,క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రఘువీర్‌సింగ్, ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి-రాంగోపాల్,ఎఎంసి చైర్మెన్ చొక్కారెడ్డి,వైస్ ఎంపీపీ మొగురం రమేష్,చాతర్ల కాంతయ్య, కుంట రాజేశ్వర్‌రెడ్డి,సర్పంచ్ సంతోష్‌రావు,ఎంపీటీసీ మల్లేశం,నాయకులు కామ రాజు, తేజ, సతీష్, అనిల్, చందు, శ్రీధర్,స్వామి,మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు, గ్రామశాఖ అధ్యక్షులు,బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలతో పాటు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## తిప్పయ్యపల్లిలో కంటి వెలుగు కార్యక్రమం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిప్పయ్యపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం గ్రామ సర్పంచ్ మ్యాకల లతమల్లేశం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.అనంతరం కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా గ్రామ సర్పంచ్ మ్యాకల లతమల్లేశం వైద్య బృందానికి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,మెడికల్ ఆఫీసర్ డా.పరమేశ్వరి,క్యాంపు మెడికల్ ఆఫీసర్ డా.వి.రామకృష్ణ,ఆప్టో మెట్రిస్ట్ మధుబాబు,సూపర్వైజర్ అలివేలు,డిఈవో మహేష్,ఎఎన్ఎంలు లత,నవ్య,సంయుక్త ఆశా వర్కర్లు డి.విమల, కె.జ్యోత్స్న, బి.అనిత,జి.అనిత,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మడిపల్లి కాలనీలో కబడ్డీ పోటీలు

కల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కల్వశ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి కాలనీలో మంగళవారం ఎండి సాధిక్, శివ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి బహుమతి ఒడెల మండలముకు,రెండవ బహుమతి కొత్తపల్లి టీములకు లభించింది. విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పిఈటిలు సురేష్,నజీమ్,వినోద్,తదితరులున్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

కొడిమ్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మోడల్ స్కూల్,జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు అర్హత ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ బి.లావణ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పిజిటి సివిక్స్,పిజిటి గణితం పోస్టులు ఖాళీగా ఉన్నాయని అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పిజి,బీఈడి విద్యార్హతను పూర్తిచేసి ఉండాలని అభ్యర్థులు ఫిబ్రవరి 8,9వ తేదిలలో కొడిమ్యాలలోని మోడల్ స్కూల్ నందు తమ దరఖాస్తులు సమర్పించి పదవ తేదినా జరుగు డెమో,ఇంటర్వ్యూకు హాజరు కావాలని ప్రిన్సిపల్ తెలిపారు.

## ఉపాధ్యాయురాలైన వేళ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులను అదనపు కలెక్టర్ అగర్వాల్ రసాయన శాస్త్రానికి సంబంధించి పలు ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టి సంతృప్తి వ్యక్తం చేసి ఉపాధ్యాయురాలిగా మారింది. అనంతరం అదే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు మన ఊరు మన బడి ద్వారా వచ్చిన నిధులతో చేపట్టిన పనులను పరిశీలించారు. ఆ పాఠశాలలోని విద్యార్థులకు అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి నిర్మాణం జరుగుతున్న గ్రంథాలయాన్ని పరిశీలించి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

-- దళిత బంధు యూనిట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్.....

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో దళిత బంధు ద్వారా మంజూరై కొనసాగుతున్న ఫ్లెక్సీ ప్రింటింగ్, భాగ్యలక్ష్మి హోమ్ నీడ్స్ దుకాణాలను నడుస్తున్న తీరును అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.

## 16 నుండి బుగ్గారంలో శ్రీ సాంబశివుని “మహాశివరాత్రి జాతర”

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం సాంబశివుని గుట్ట వద్ద గల సంతానయుక్త శ్రీ సాంబశివ నాగేశ్వరాలయంలో ఫిబ్రవరి 16 నుండి 19 వరకు మహాశివరాత్రి జాతర ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మసర్తి రాజిరెడ్డి తెలిపారు.శ్రీహరి మౌన స్వామీజి ఆధ్వర్యంలో శివదీక్షా స్వాములతో కలిసి ఆలయ కమిటీ చైర్మన్ మసర్తి రాజిరెడ్డి,విడిసి కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డిలు జాతర కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మసర్తి రాజిరెడ్డి మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో నూతనంగా శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఈనెల 16న ప్రతిష్ఠాపన చేయనున్నట్లు తెలిపారు.17న స్త్రీలచే కుంకుమార్చన, దంపతులతో 27 కుండలాల గీతాహవన యజ్ఞం,18న మహాశివరాత్రి జాతర,శివపార్వతుల కళ్యాణం జరుగును న్నాయని ఆయన పేర్కొన్నారు.19న అంగరంగ వైభవోపేతంగా శ్రీ సాంబశివ నాగేశ్వర స్వామి రథోత్సవం జరుగనుందన్నారు.అలాగే మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 18 శనివారం ఉదయం 8.00 గంటల నుండి 19 ఆదివారం ఉదయం 8.00 గంటల వరకు ప్రముఖ ఆధ్యాత్మిక కళాకారులు నక్క రాజుచే 24 గంటల మహా సంకల్ప గాన స్వరాభిషేకం నిర్వహించబడునని ఆయన తెలిపారు.యావత్ భగవత్ బంధువులు, ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు,ప్రముఖులు ఈ నాలుగు రోజుల పాటు జరుగనున్న ఆలయ 17వ వార్షికోత్సవ,మహాశివరాత్రి జాతర ఉత్సవాలల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర వస్తువులు అందజేసిన అధికారులు

మల్యాల, ప్రభాత వార్త:

చెప్పులు కుడుతూ కుటుంబాన్ని పోషిస్తూ అనారోగ్య బారిన పడి మృతి చెందిన మల్యాల మండల కేంద్రానికి చెందిన ఓటర్ కాడి శేఖర్ కుటుంబానికి అధికారులు స్పందించి మంగళవారం శేఖర్ కుటుంబంకు నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ మేరకు జిల్లా బాలల సంరక్షణ అధికారి సురేష్, మల్యాల ఐసిడిఎస్ అధికారులు శేఖర్ కుటుంబాన్ని పరామర్శించి వారి పిల్లల సంరక్షణ పట్ల కౌన్సిలింగ్ నిర్వహించారు. పిల్లలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటామని ప్రభుత్వ పరంగా లభించే పథకాలను కూడా వర్తింపజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బందితో అంగన్‌వాడీ సూపర్‌వైజర్, మల్యాల ఎంపిటిసి రాచర్ల రమేష్ లు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసమే మన ఊరు, మన బడి

## - ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



*మఠంపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వంఎంతో ప్రతిష్టాత్మకంగా మన ఊరు, మనబడి కార్య క్రమాన్ని ప్రారంభించిందని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని భిల్యానాయక్‌తండా పంచాయితీ పరిధిలోని అంత్యతండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు, మన బడి కా ర్యక్రమంలో భాగంగా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ప్రత్యేక నిధులు కేటాయించి పనులు పూర్తి చేసుకొని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్స వం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలల్లో ఎటువంటివసతులు కల్పిస్తున్నారో అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా వాటికి దీటుగా వసతులు కల్పించి విద్యా ర్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విధంగా పాఠశాలలను తీర్చిదిద్దేందుకే ముఖ్యమంత్రి కెసిఆర్ మన ఊరు, మనబడి కార్యక్రమం ప్రారంభించారని, గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యా ర్థులకుఈ కార్యక్రమం వరంలాంటిదని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతపేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేసిందని, అటువంటి ప్రభుత్వానికి ప్రజలు అండ గా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముడావత్ పార్వతి కొండానాయక్, జడ్‌పిటిసి బాణోతు జగన్‌నాయక్, మండల విద్యాధికారి పానుగోతు శత్రునాయక్, గ్రామసర్పంచ్ బాణోతు శాంతి, మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మస్తాన్, చి రంజీవి, వేణుగోపాల్, రాజేష్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ టాప్



*నిడమనూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*

రాష్ట్ర ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక పథకాలను అమలు చేస్తూ మహిళల సాధికారత కోసం కృషి చేస్తున్నారని అదే విధంగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలిపాడని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని 114 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. పేదింటి ఆడపడుచుల వివాహానికి వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అర్హులంతా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొల్లం జయమ్మ, జడ్పీటీసి నందికొండ రామేశ్వరి డిసిసిబి జిల్లా డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మండల పార్టీ అధ్యక్షుడు తాటి సత్యపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, జిల్లా నాయకులు చేకూరి హనుమంతరావు, వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, వైస్ ఎంపిపి బైరెడ్డి వెంకటరెడ్డి, బొల్లం రవి, నల్లబోతు వెంకటేశ్వర్లు, భిక్షానాయక్, తహశీల్దార్ ప్రమీల, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు యాదయ్య, ఎంపిటిసిలు సత్యనారాయణ, నరేందర్, స ంతోష్, భాస్కర్, నారాయణ, సర్పంచ్‌లు దాసు, మహేష్, రమేష్, బ్రహ్మన్న, రామలింగన్న, ఉన్నం సత్యనారాయణ, అర్వ స్వాతి అశోక్, సైదులు, రమణారెడ్డి, రాములు, రాంబాబు, శంకర్, కళావతి, శ్రీలత, లచ్చయ్య, శ్రీనివాసరావు, వెంకన్న, సలీం, ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు, లింగప్ప, మేరెడ్డి వెంకటరమణ, భాస్కర్, నరేష్, రామలింగయ్య, వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చేపట్టాలి

*బీబీనగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*

భక్తులకు ఇబ్బందులు కలుగకుండా లింగబస్వేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని భువనగిరి ఆర్డిఓ ఎం.వి.భూపాల్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం పడమటి సోమారంలోని శ్రీ లింగబస్వేశ్వర స్వామి దేవాలయంలో ఆర్డిఓ అధ్యక్షతన బ్రహ్మోత్స వాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ బ్రహ్మో త్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని, వారికి ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఇందుకోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు శాఖ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో క్యాంపులను ఏర్పాటు చేసి అత్యవసర స్థితిలో ఉన్న వారికి చికిత్సలు అందించాలన్నారు. 108 అంబులెన్స్ అందుబాటులో ఉంచాలన్నారు. దూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులకు ఆర్టీసి ఆధ్వర్యంలో బస్సులను నడపాలని సూచించారు. ఎంపిపి యర్కల సుధాకరగౌడ్ మాట్లాడుతూ మౌళిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఆదాయ వనరులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏసిపి వెంకటరెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా అన్ని చర్యలు తీసుకునేందుకు ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీవాణి, తహశీల్దార్ అశోక్‌రెడ్డి, సర్పంచు తలబోయిన గణేష్ యాదవ్, ఆలయ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి, సిఐ వెంకటయ్య, ఎస్ఐ సైదులు, దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ సుమతి, ఆలయ ఇఓ నరేందర్‌రెడ్డి, ఎక్సైజ్ ఎస్ఐ వివేక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ ప్రతినిధులు, నిఖిల్ యాదవ్, వేణు, కిషోర్ తదితరులున్నారు.



# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*



ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు,కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మిన ర్సింహమూర్తి,ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మంత్రి రాకతో చీదెళ్ల జాతరకు పోటెత్తిన భక్తులు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి



పెన్‌పహాడ్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మంగళవారం విచ్చేయడంతో భక్తుల రాకతో జాతర పోటెత్తింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతికలని అన్నారు. ప్రాంతాలను బట్టి నిర్వహించే జాతరలు ప్రజలను ఐక్యంగా ఉంచడానికి ఎంతగానో ఉపయోగ పడుతాయని తెలిపారు. అంతకుముందు జాతరకు హాజరైన మంత్రికి పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో డిజె బజాబజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. దేవతలకు పట్టు వస్త్రాలు సమర్పించడానికి విచ్చేసిన మంత్రికి పురోహితులు కుంబమేలతో స్వాగతం పలికి ఆలయంలో ప్రవేశింపచేశారు. అనంతరం మంత్రికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రిని సన్మానించారు. తిరుపతమ్మ తల్లి ఆశీస్సులు గ్రామంలో ప్రతి ఒక్కరికి కలుగాలని, పాడి పంటలు, ఆయు ఆరోగ్యాలు ప్రసాదించాలని తిరుపతమ్మ తల్లిని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, ఆలయ కమిటీ



చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ దాచేపల్లి భరత్, సర్పంచులు చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, దారవత్ బిక్షం, నాయకులు కొండమీదగోవిందరావు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కీర్తి వెంకట్‌రావు, కీర్తి యలమంచి, పందుల నాగరాజు, మిరియాల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.